
# అతనొక సజీవ చైతన్యం

- సుజాత

ఆ నేలంతా రక్తంతో తడిసింది
ఆ రక్తం మడుగులో అతను...
శరీరం నిండా గాయాల గుర్తులే
నేలను తాకుతున్న సూర్య కిరణాలు
అతని శరీరంపై పడి ఎర్రగా ధగ, ధగలాడుతూ
దక్షిణం నుండి ఉత్తరం దాకా,
పూర్వోత్తరం అంతా అలముకొని
అగ్నిశిఖలై దేశాంతరాలకు వ్యాపిస్తున్నాయి
అతను అచేతనంగా పడి వున్నాడా?
కాదు, వేల కోట్ల గొంతుల్లో రణనినాదమై
చైతన్య రథాన్ని నడుపుతూ
యుద్ధభేరి మోగిస్తున్నాడు
అతని కనుకొలుకుల్లో కారిన రక్తం
వసంత మేఘగర్జనకు మెరిసిన మెరుపై
ఆకాశమంతా అలుముకున్నది
తెగిపడిన అతని వేలు
లక్షల వేళ్లను ఒక్కసారి ట్రిగ్గర్‌పై పెట్టి
శత్రు గుండెను గురి చూస్తుంది
తెగిన అతని కాలు కోట్ల ప్రజల
పాదాలతో కదంతాల్ చేస్తుంది
రాలిపడిన శరీరం ఏం చేస్తుంది అనుకున్నావా?
అది మేరు పర్వతమై
వందల వేల డైనమైట్ల విస్ఫోటనాలతో
నిన్ను ముక్కలు చేస్తుంది - ఖబడ్దార్ !



(అమరుడు కామ్రేడ్ కోటన్న స్మృతిలో)

## భారత విప్లవ మహా నాయకుడు,
## పీడిత ప్రజల ప్రియతమ నేత,
## సిపిఐ (మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యుడు,
## కామ్రేడ్ మల్లోజుల కోటేశ్వర్లు (రాంజీ, కిషన్‌జీ)కు
## అరుణారుణ జోహార్లు!



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్రకమిటీ

## భారత విప్లవ మహా నాయకుడు,
## పీడిత ప్రజల ప్రియతమ నేత,
## సిపిఐ (మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యుడు,
## కామ్రేడ్ మల్లోజుల కోటేశ్వర్లు (రాంజీ, కిషన్‌జీ)కు
## అరుణారుణ జోహార్లు!

“పశ్చిమ బెంగాల్ రాష్ట్రం పశ్చిమ మేదినీపూర్ జిల్లాలోని కుశ్‌బోనీ అడవుల్లో బురిసోల్ గ్రామం వద్ద భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య దాదాపు గంటసేపు హోరాహోరీగా జరిగిన కాల్పుల్లో సీపీఐ (మావోయిస్టు) అగ్రనేత కోటేశ్వరరావు ఎలియాస్ కిషన్‌జీ మరణించిన”ట్టుగా దోపిడీ పాలకులు మరోసారి ‘ఎన్‌కౌంటర్’ కట్టుకథను దేశ ప్రజలకు వినిపించారు. 2011 నవంబర్ 24న సాయంత్రం 4.30 నుండి 5.30 గంటల మధ్య జరిగినట్టు చెబుతున్న ఈ ‘ఎన్‌కౌంటర్’లో చనిపోయింది కిషన్‌జీ కావచ్చునని అనుమానిస్తున్నట్టుగా చెబుతూనే కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆర్.కే. సింగ్ మరోవైపు ‘ఇది మావోయిస్టు పార్టీకి చాలా పెద్ద దెబ్బ’ అని ఉత్సాహంగా ప్రకటించాడు. దానికి ఒక రోజు ముందు జంగల్‌మహల్ ప్రాంతంలో కామ్రేడ్ కిషన్‌జీ వున్న ప్రాంతాన్ని ప్రభుత్వ సాయుధ బలగాలు చుట్టుముట్టగా అతడు తన సహచరులతో పాటు తప్పించుకున్నాడనే కట్టుకథనొక దాన్ని పథకం ప్రకారమే ప్రసారం చేశారు. 25వ తేదీ వుదయం ఎన్‌కౌంటర్‌లో మృతి చెందింది కిషన్‌జీగా గుర్తించినట్టు నిర్ధారిస్తూ మరోసారి ప్రకటన చేశారు. చిదంబరం, ఆర్.కె. సింగ్, సీఆర్‌పీఎఫ్ డీజీపీ విజయ్ కుమార్‌లు ఆయన శవాన్ని కూడా ప్రపంచానికి చూపడానికి భయపడి మీడియా వాళ్లను సంఘటనా స్థలానికి అనుమతించలేదు. ఎన్‌కౌంటర్‌లో ఒక్కడే చనిపోవడాన్ని బట్టి, పోలీసులకు చిన్న గాయమైనా కాకపోవడాన్ని బట్టి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చెబుతున్న కథనాలను బట్టి, ముఖ్యంగా మృతదేహంపై వున్న అమానుష చిత్రహింసల గుర్తులను బట్టి ఇది ఎదురుకాల్పులలో జరిగిన మరణం కానే కాదని, ఆయనను ఎక్కడో సజీవంగా పట్టుకొని దారుణంగా, చట్టవ్యతిరేకంగా హత్య చేసినట్టు పౌరహక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు నిరసన తెలుపుతూ వెంటనే ప్రకటనలు విడుదల చేశాయి. దేశ అంతర్గత భద్రతకు మావోయిస్టు వుద్యమం అతి పెద్ద ప్రమాదమని దుష్ప్రచారం చేస్తున్న పాలకవర్గాలు, వారికి నాయకత్వం వహిస్తున్న ఫాసిస్టు పాలక ముఠా సోనియా–మన్‌మోహన్–చిదంబరం–ప్రణబ్–జయ్‌రాం రమేష్ మార్గదర్శకత్వంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో కుమ్మక్కయి అత్యంత కుట్రపూరితంగా నిర్వహించిన



విప్లవానికి ద్రోహం చేసి రెనగేడ్లుగా మారిన వ్యక్తులు, గ్రూపులు చరిత్ర పెంటకుప్పల పైకి విసిరివేయబడ్డాయి. మన పార్టీ మాత్రం నిజమైన విప్లవకారుల ఐక్యతకు కట్టుబడి ప్రకాశవంతమైన చరిత్రను సంతరించుకుంది. నేటి ప్రపంచంలో సుదీర్ఘకాలంగా విప్లవోద్యమాన్ని నడుపుతున్న చరిత్ర కలిగిన ఒక విప్లవకర పార్టీగా గుర్తింపు పొందింది. మన పార్టీ వ్యవస్థాపక నాయకులు, గొప్ప గురువులు, అమరులు కామ్రేడ్స్ చారు మజుందార్, కన్హాయ్ ఛటర్జీల వారసత్వంలో వేలాది కామ్రేడ్స్ విప్లవాశయాల సాధన కోసం తృణప్రాయంగా తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు. ఇటువంటి గొప్ప చరిత్ర కలిగిన మన పార్టీ అమరవీరుల ఆశయాలను, స్వప్నాలను సాకారం చేసి తీరుతుంది. భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయపథంలో పురోగమింపజేసి దోపిడీ పీడనలకు తావులేని సమసమాజాన్ని నిర్మించి తీరుతుంది.

కామ్రేడ్ కోటేశ్వర్లు విప్లవ జీవిత చరిత్ర అంటే మహత్తర నక్సల్బరీ, శ్రీకాకుళ ఉద్యమాలకు కొనసాగింపుగా గత నాలుగు దశాబ్దాల కరీంనగర్–ఆదిలాబాద్, ఉత్తర తెలంగాణ, దండకారణ్యం, పశ్చిమ బెంగాల్ సహా యావత్ భారతదేశ విప్లవోద్యమ చరిత్రను చెప్పుకోవలసి ఉంటుంది. ఆయన విప్లవ జీవితం ప్రజా ఉద్యమాలకు ప్రతిరూపం. ఆయన కలం సాగుతున్న చరిత్రపై సంతకం. ఆయన వాణి విప్లవ చరిత్రకు వ్యాఖ్యానం. ఆయన మరణం రేపటి సూర్యోదయం. విప్లవ ఆశయాల సాధనలో తన ప్రాణాల్ని ఫణంగా పెట్టిన ప్రజా నాయకుడు. ఆయన వీరమరణం భారత విప్లవోద్యమ చరిత్రలో రక్తాక్షరాలతో లిఖించబడింది. కామ్రేడ్ కిషన్‌జీ మృత్యుంజయుడు. భూస్వామ్య విధానం, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాదంలతో నిశ్చయాత్మకంగా పోరాడి, ఓడించి, అంతిమంగా గోరి కట్టడమే ఆ వీరయోధుడికి అర్పించే నిజమైన నివాళి అవుతుంది. ప్రపంచ కార్మికవర్గపు ఈ ఉత్తమ పుత్రుని ఆశయాల సాధనకు తుదకంటా పోరాడుతామని ప్రతిజ్ఞ చేద్దాం. ఆయన జ్ఞాపకాలతో, ఆదర్శాలతో తరగని శక్తిని నింపుకొని, రెట్టింపు ఉత్సాహంతో, బోల్షివిక్ దృఢ సంకల్పంతో కార్యాచరణకు పూనుకుందాం. ఆయన అమరత్వంతో పార్టీకీ, యావత్ భారత విప్లవోద్యమానికి వాటిల్లిన అపార నష్టాన్ని పూడ్చుకోవడానికి ప్రజా వుద్యమాలను, ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేస్తూ అసంఖ్యాక కోటన్నలను సృష్టించుకుందాం. ప్రజలూ, ప్రజా వుద్యమాలే కామ్రేడ్ కోటన్నను సృష్టించాయి. ఆ ప్రజలూ, ప్రజా వుద్యమాలే ఆయనను మళ్లీ మళ్లీ సృష్టించుకుంటాయి. అశేష పీడిత ప్రజా హృదయాలలో ఆయన సదా నిలిచివుంటాడు.

***2012 జనవరి 1***

కామ్రేడ్ కిషన్‌జీ పార్టీ సిద్ధాంత, రాజకీయ రంగాలలో టీచర్‌గానే కాకుండా దిద్దుబాటు వుద్యమంలో కూడా ముందుశ్రేణిలో నిలబడి తప్పులు సరిదిద్దుకోవడంలోనూ ఆదర్శప్రాయుడిగా నిలిచాడు. 1984లో పార్టీలో ఆరు చెడులను సరిదిద్దడంలో రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా తన నుండి జరిగిన లోపాలను గుర్తించి నిజాయితీగా ఆత్మవిమర్శను ప్రవేశపెట్టి కార్యదర్శి పదవి నుండి వైదొలిగాడు. రాష్ట్రకమిటీ సెక్రటేరియట్ సభ్యుడిగా కొనసాగుతూ తన తప్పుల నుంచి బయటపడడానికి చిత్తశుద్ధితో కృషి చేసి అనతికాలంలోనే అందరి మన్ననలు పొందాడు. పార్టీ కమిటీ సమావేశాలలో సహచర కామ్రేడ్స్ ఆయనపై చేసిన విమర్శలనూ, సూచనలనూ లోతుగా అర్థం చేసుకొని నాయకత్వ స్థాయికి తగిన విధంగా వాటిని సరిదిద్దుకొని యావత్ పార్టీకి నమూనాగా నిలిచిన కామ్రేడ్ కిషన్‌జీ, తప్పులు చేయనివారు వుండరు, వాటిని గుర్తించి సరిదిద్దుకోవడమే కమ్యూనిస్టుల గొప్పతనం అని సహచర కామ్రేడ్స్‌కు బోధించేవాడు. రోజూ ఇల్లు శుభ్రంగా ఊడ్చుకోవడం, ముఖం కడుక్కోవడం, రోగం రాకుండా ముందస్తుగా టీకాలు వేసుకోవడం ఎంత సహజమో, ఎంత అవసరమో కమ్యూనిస్టులకు విమర్శ-ఆత్మవిమర్శ అంతే సహజం, అవసరం అని ఆచరించి చెప్పిన కమ్యూనిస్టు గురువు మన కిషన్‌జీ.

## "ఒక వీరుడు మరణిస్తే ప్రభవింతురు వేల కొలది"

కామ్రేడ్ కిషన్‌జీ మనకిక లేడు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన అమరత్వంతో మనమొక మేరునగాన్ని కోల్పోయాం. ఆయన కేడర్లకు ప్రీతిపాత్రుడు. సిద్ధాంత, రాజకీయ, నిర్మాణ రంగాలలో అపార అనుభవాన్ని గడించిన మేధాసంపన్నుడు. ఆయన ఒక కవి. విప్లవ రచయిత. ఎత్తిన ఆయుధాన్ని దించని మావోయిస్టు ప్రజాయుద్ధ సైనికుడు, కమాండర్. విప్లవం కోసం 38 సంవత్సరాలు అహర్నిశలు శ్రమించి ప్రజా వుద్యమాల్లో, ప్రజాయుద్ధంలో అనేక అద్భుతాలను సృష్టించినవాడు. జగిత్యాల నుంచీ జంగల్ మహల్ వరకూ విప్లవాగ్నులను వ్యాపింపజేసి చిన్న నిప్పురవ్వ దావానలాన్ని సృష్టిస్తుందన్న సత్యాన్ని నిరూపించిన కమ్యూనిస్టు విప్లవకారుడు. ఆయన ఒక గొప్ప స్వాప్నికుడు. కామ్రేడ్ కోటేశ్వర్లు భారత విప్లవోద్యమ చరిత్రలో ధ్రువతారగా నిలిచాడు. ఆయన మన తరం మహా నాయకుడు, భవిష్యత్ తరాలకు ఆదర్శనీయుడు.

నాలుగు దశాబ్దాలుగా రెండు వేర్వేరు విప్లవ స్రవంతులుగా కొనసాగి 2004 సెప్టెంబర్ 21న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)గా సమైక్యమైన మన పార్టీ గొప్పదనం నిజమైన విప్లవ శక్తులను ఐక్యం చేయడంలో వుంది. భారత కమ్యూనిస్టు పార్టీ 85 యేళ్ల చరిత్రలోనూ, నక్సల్బరీ తర్వాతి 45 యేళ్ల చరిత్రలోనూ పార్టీ ఎన్నో చీలికలకు లోనైంది. ఈ సంక్షోభాలలో



కోవర్ట్ ఆపరేషన్‌లో కామ్రేడ్ కిషన్‌జీని సజీవంగా పట్టుకొని అమానుష చిత్రహింసలకు గురిచేసిన తర్వాత హత్య చేశాయన్నది స్పష్టం.

పార్టీ శ్రేణులలో, ప్రజలలో కోటన్న, ప్రహ్లాద్, రాంజీ, కిషన్‌జీ, బిమల్ మొదలైన పేర్లతో సుపరిచితుడైన కామ్రేడ్ మల్లోజుల కోటేశ్వర్లు మహత్తర నక్సల్బరీ తిరుగుబాటు తర్వాతి తరానికి చెందిన అగ్రశ్రేణి ప్రతినిధి. నక్సల్బరీ సాయుధ రైతాంగ పోరాటం భారత సమాజాన్ని భారీ కుదుపులకు లోను చేసి పీడిత వర్గాల, సెక్షన్ల ప్రజలందరినీ తట్టి లేపింది. అది భారత ఆర్థిక వ్యవస్థ స్వభావాన్ని నిర్ధారించింది. సాయుధ పోరాటాన్ని తిరిగి ఎజెండా మీదికి తెచ్చింది. సాయుధ వ్యవసాయ విప్లవం ఇరుసుగా సాగే నూతన ప్రజాస్వామిక విప్లవ మార్గాన్ని ఆవిష్కరించింది. భారత దేశవిముక్తికి 'నక్సల్బరీ ఏకైక మార్గం' అయ్యింది.

కామ్రేడ్ కోటన్న నక్సల్బరీ-శ్రీకాకుళ రాజకీయాలతో ప్రభావితుడయ్యాడు. కరీంనగర్-ఆదిలాబాద్ జిల్లాలలో రైతాంగ ఉద్యమాలతో పెనవేసుకపోయి, 'జగిత్యాల జైత్రయాత్ర'కు నాయకుల్లో ఒకరిగా ముందున పీఠీన నిలిచి కరడుగట్టిన భూస్వామ్యం నడ్డి విరిచాడు. ఆంధ్రప్రదేశ్ సాయుధ రైతాంగ విప్లవోద్యమానికి నాయకత్వం వహించి దండకారణ్యంలో ప్రజా విముక్తి గెరిల్లా దళాలకు సారధి అయినాడు. కేంద్రకమిటీ సభ్యుడిగా ఉత్తర, తూర్పు భారతావనిలో విప్లవోద్యమ విస్తరణ కర్తవ్యంలో భాగంగా పశ్చిమ బెంగాల్ తరలివెళ్లి తుది వరకూ అక్కడి ప్రజల మధ్య ప్రజాయుద్ధంలో నిలిచి చారిత్రాత్మక లాల్‌గఢ్ ప్రజా తిరుగుబాటుతో ప్రఖ్యాతి గడించినవాడాయన. దళారీ నిరంకుశ పెట్టుబడిదార్లకు, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు దేశ వనరుల్ని దోచిపెట్టే పాలకవర్గాల ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకోవడానికి ప్రజా వుద్యమాలను నిర్మించిన వాడాయన. విప్లవ పార్టీల ఐక్యతా ప్రక్రియలో, పార్టీ పంథాను అభివృద్ధి చేయడంలో కేంద్రకమిటీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఆయన పాత్ర క్రియాశీలమైంది. పార్టీ ప్రతినిధిగా ఆయన భారత విస్తరణవాదానికి వ్యతిరేకంగా దక్షిణాసియా దేశాల మావోయిస్టు విప్లవకారుల మధ్య సమైక్యతను సాధించడంలో నిర్వహించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుంది.

అందుకే భూస్వామ్య, దళారీ పెట్టుబడిదారీ పాలకవర్గాలు సామ్రాజ్యవాదుల పూర్తి అండదండలతో కామ్రేడ్ కోటేశ్వర్లును ప్రత్యేకించి టార్గెట్ చేసి, హత్య చేయడానికి బరితెగించి కుట్రలకు పాల్పడ్డాయి. అందులో భాగంగా జరిగిందే ఈ హత్య. తెలంగాణ నుంచి బెంగాల్ వరకూ తిరిగిన అలుపెరుగని ఆయన కాళ్లను శత్రువు నరికి వేశాడు. దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని జయప్రదం చేసి ప్రపంచ కార్మికవర్గ సోషలిస్టు విప్లవాన్ని విజయం వైపు పురోగమింపజేయాలని స్వప్నించిన ఆయన నేత్రాలలో కుడి కన్నును శత్రువు పెరికేశాడు. అనుక్షణం అణువు-అణువూ 'విప్లవం వర్థిల్లాలి' అన్న ఆయన శరీరాన్ని శత్రువు నుజ్జునుజ్జు

చేశాడు. తుపాకి తూటాలతో జల్లెడచేశాడు. ఆపాదమస్తకం రకరకాల గాయాలు చేశాడు. శత్రువు ఫాసిస్టు స్వభావాన్ని నిరంతరం ఎండగట్టే ఆయన స్వరాన్ని క్రూరంగా నులిమివేశాడు. ప్రజల కోసం కలాన్ని సైతం ఆయుధంగా మలుచుకున్న ఆయన చేతివేలును నరికి వేశాడు. పాదాలను కరెంటు హీటర్‌పై కాల్చాడు. బాయ్‌నెట్లతో మెడను కోశాడు. ఒంటిపై నుంచి మాంసపు ముద్దలు కోసి తీశాడు. చివరకు నోట్లో తుపాకి తూటా కాల్చగా కింది దవడ తెగిపోయి, వెనుకవైపు నుంచి మెదడు బయటికి వచ్చింది. తాము రాసుకున్న రాజ్యాంగాన్ని సైతం పాటించకుండా రహస్య స్థావరంలో గంటల తరబడి చిత్రహింసల కొలిమిలో క్రూరంగా హింసించి పిరికిగా హత్య చేశారు. కానీ కామ్రేడ్ కిషన్‌జీ అవన్నీ భరించాడు. ఆయన మొక్కవోని విప్లవకారుడు. శత్రువుకు లొంగిపోకుండా నిలిచి పార్టీ రహస్యాలను ప్రాణంకన్నా మిన్నగా కాపాడిన ధీరుడు. మృత్యువులో సైతం శత్రువును ఓడించిన వీరుడు.

ఆయనను భౌతికంగా అంతమొందించి శత్రువు తాత్కాలికంగా మురిసిపోవచ్చు కానీ, నిరంతరం ఆయన అంటిపెట్టుకున్న పార్టీ పంథాను, దాని అభివృద్ధి కోసం ఆయన సృజనాత్మకంగా చేసిన కృషిని, ఆయన విప్లవాశయాలను, ఆ వీరయోధుడి ఆదర్శాలను, స్వప్నాలను జగిత్యాల నుంచి జంగల్ మహల్ వరకు, విస్తృతంగా శాశ్వతంగా పరచుకున్న ఆ విప్లవకారుడి జ్ఞాపకాలను తుడిచివేయడం అసాధ్యం. ఆయన ఆశయ స్ఫూర్తితో పోరాడుతున్న ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం, ప్రజల హృదయాల్లో నుంచి ఆయనను రూపుమాపడం వాడికి ఎన్నటికీ సాధ్యం కాదు. ఆయన నమ్మిన ఆశయాలు, సిద్ధాంతాలు, ఆదర్శాలు కోట్లాది పీడిత ప్రజల గుండెల్లో జ్వలిస్తున్నాయి. అలుపెరుగని ఆయన సుదీర్ఘ విప్లవకృషి వ్యూహాత్మక ప్రాంతాలలో ప్రజల ప్రత్యామ్నాయ రాజ్యాధికార నిర్మాణానికి, విముక్తి ప్రాంతాల సాధనకు, అంతిమంగా భారతదేశ విముక్తికి ప్రేరణగా నిలుస్తుంది.

ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ, ఆయన బంధుమిత్రులు ఆయన భౌతిక కాయాన్ని అమితమైన ప్రేమతో, గౌరవంతో జంగల్ మహల్ నుంచి పెద్దపల్లికి తరలించారు. పెద్దపల్లిలో ఆయన అంతిమ యాత్రలో వేలాది విప్లవ ప్రజానీకం పోలీసుల చక్రబంధాన్ని ఛేదించుకొని వచ్చి తమ ప్రియతమ నాయకునికి అశ్రు నివాళులు అర్పించారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల హంతక చర్యను ఖండించి "విప్లవం వర్ధిల్లాలి", "కా.కోటన్న అమర్ రహే" అని గొంతెత్తి నినదించారు. పుత్రశోకంతో విలపిస్తూనే తన కొడుకు బాటలో పోరాడాలని పిలుపునిస్తున్న అమ్మ మధురమ్మకు, ఇతర కుటుంబ సభ్యులకూ, బంధుమిత్రులకు కేంద్రకమిటీ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నది. ఆయన అమరత్వంతో దుఃఖసాగరంలో మునిగిపోయిన పార్టీ శ్రేణులతో, విప్లవ ప్రజానీకంతో, ఆయన మిత్రులందరితో కేంద్రకమిటీ దుఃఖాన్ని పంచుకుంటూ ఆయన ఆశయాల సాధన కోసం తుదివరకూ పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నది.



విప్లవకారులు, శత్రువు చేసే దాడిని మార్క్సిస్టు తర్కంతో తిప్పికొట్టేవాడు. విప్లవ పత్రికలను నడపడంలో ఆయన అమితాసక్తిని ప్రదర్శించేవాడు. 'పత్రిక ఒక ఆర్గనైజర్' అని లెనిన్ మహనీయుడు బోధించిన సత్యాన్ని కామ్రేడ్ కిషన్‌జీ జీవితకాలమంతా అన్వయించుకొని మెరుగైన రచనలతో కూడిన పత్రికల ప్రచురణకు చాలా ప్రాముఖ్యతను ఇచ్చేవాడు. క్రాంతి, రాడికల్ మార్చ్, కార్మిక పథం, ప్రభాత్, వ్యాన్‌గార్డ్, అవామీ జంగ్ వగైరా పత్రికలను నడపడంలో ఆయన చొరవగా కృషి చేశాడు. పశ్చిమ బెంగాల్‌లో పలు విప్లవ పత్రికలను ప్రారంభించడంలో, నడిపించడంలో ఆయన అందించిన మార్గదర్శకత్వం ఎంతో గొప్పది. ఆయన సిద్ధాంత, రాజకీయ, నిర్మాణ, సైనిక, సాంస్కృతిక, సామాజిక విషయాలన్నింటిపై అవసరం కొద్దీ అధ్యయనం చేసి వందల సంఖ్యలో వ్యాసాలు రాశాడు. దండకారణ్యంలో ప్రాంతాల వారిగా ప్రజల భాషలో పత్రికలు తేవాలని తపన చెందాడు. పుస్తకాల ప్రచురణ పట్ల కూడా చాలా శ్రద్ధ వహించేవాడు. 1980లలో హైదరాబాద్‌లో పీస్ బుక్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంలో, ఆయన చేసిన కృషి మరువలేనిది.

కామ్రేడ్ కోటేశ్వర్లు మంచి వక్త. ఆయన ఏ విషయంపైనైనా అనర్గళంగా మాట్లాడేవాడు. ఆయన తెలంగాణ యాసలో, తెలంగాణ నుడికారాలలో వినసొంపుగా మాట్లాడేవాడు. ఆయన ఏ ప్రాంతం వెళితే అక్కడి భాషలలో మాట్లాడడానికి ప్రయత్నించేవాడు. ఉద్యమ అవసరాల కోసం ఆయన కోయ, హిందీ, ఇంగ్లీషు, బంగ్లా భాషలను నేర్చుకున్నాడు. ఆయన ఉపన్యాసాలు శ్రోతల అవగాహనను పెంచేలా, ఉత్తేజాన్ని నింపేలా ఉండేవి.

కా. కిషన్‌జీ 2007 నుండి పార్టీ తూర్పు రీజనల్ బ్యూరో అధికార ప్రతినిధిగా ఉన్నాడు. ఆ తర్వాత లాల్‌గఢ్ ఉద్యమ వెల్లువ కాలంలో ఆయన మీడియాతో నిత్య సంబంధాల్లో వుంటూ అనేక విషయాలపై పార్టీ వైఖరిని తెలుపుతూ వచ్చాడు. పాత్రికేయులతో ఆయన సత్సంబంధాలను కొనసాగించేవాడు.

## కేడర్లను తీర్చిదిద్దిన మార్క్సిస్టు ఉపాధ్యాయుడు

కామ్రేడ్ కోటేశ్వర్లు చేపట్టిన ముఖ్యమైన బాధ్యతల్లో కేడర్లకు విద్యాబోధన ఒకటి. ఆయన తొలినాళ్ల నుంచీ కేడర్లకు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించి వాళ్ల ఎదుగుదలకు చాలా కృషి చేశాడు. 1996లో ఆయన కేంద్ర రాజకీయ పాఠశాల, స్కోప్‌ల బాధ్యతలు చేపట్టిన తర్వాత నాయకత్వ కేడర్లకు సిద్ధాంత బోధనా క్యాంపెయిన్‌కు ప్రణాళికలు రూపొందించాడు. ఎంపిక చేసిన విషయాలపై టీచర్లతో కలిసి నోట్సు తయారు చేయడంలో పాలుపంచుకున్నాడు. కేడర్ల స్థాయికి తగినట్టు విషయాల ఎంపిక, నోట్సు తయారీ, తరగతుల నిర్వహణ-బోధనపై తాను ఎక్కడికి వెళ్లినా అవసరమైన సూచనలు, సలహాలు చేసేవాడు.

విమర్శించడం, ప్రోత్సాహాన్నివ్వడం కామ్రేడ్ రాంజీ విశిష్ట లక్షణంగా వుండేది. ముఖ్యంగా మహిళా కామ్రేడ్స్‌ను రచయితలుగా ఎదగడానికి ప్రోత్సహిస్తూ వారి రచనలపై సలహాలు, సూచనలు ఇచ్చేవాడు. ఆయన కవితలు, పదుల సంఖ్యలో ఉంటాయి. విలక్షణంగా వుండే ఆయన కవితల్లో జాలరన్నలు, ఏరులు, విల్లంబులు, గోదావరి ఉపమానంగా లేనివి బహు అరుదేమో!

కరీంనగర్‌లో కామ్రేడ్ జాపా లక్ష్మారెడ్డిని పోలీసులు హత్య చేసినపుడు ఒక కొడుకు పేరుతో ఆయన రాసిన దీర్ఘకవిత వాళ్ల మధ్య గల అనుబంధాన్ని ఎత్తిపడుతుంది. 1984లో దండకారణ్యంలోని గడ్చిరోలిలో జరిగిన కమలాపూర్ మహాసభలకు హాజరై వెనక్కి వెళుతున్నపుడు తాను హాజరైన తొలి గెరిల్లా పెళ్లి వేడుకల సందర్భంగా హాజరైన గ్రామస్తుల స్పందనలు విని రాసిన కవిత ప్రజలకూ, గెరిల్లాలకూ ఉండే అనుబంధాన్ని వెల్లడిస్తుంది. ఆయన ఏ సమావేశం దగ్గర ఉన్నా చర్చల సారాన్ని కవితల్లో బంధించడం ఆయన కలం ప్రత్యేకత. సిపిఐ (మావోయిస్టు) ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆశువుగా అనేక కవితలు చదివి అందరినీ ఉత్సాహపరిచాడు. 2008 చివర్లో దండకారణ్యంలో పర్యటించి తిరిగి జంగల్ మహల్ వెళుతూ రాసిన 'కొయ్యు' అనే కవిత ప్రజల ప్రతిఘటనా పోరాటాన్ని చూసి ఆయన ఉత్తేజితుడైన తీరుకు అద్దం పడుతుంది. ఆయన తన సహచరులకు రాసే ఉత్తరాల్లో సందర్భోచితంగా, తమ మధ్య సంబంధాలను ఎత్తిపడుతూ రాసిన ఇన్‌స్టంట్ కవితలెన్నో! ఆయనను సహచరులు నవ్వుతూ 'రెండు చేతులా కవిత్వం రాసే కవి' అనేవాళ్లు. ఆయన రాసే వుత్తరాల్లో మధ్య, మధ్య కవితా చరణాలు, నూతన సాహితీ పద ప్రయోగాలు, పదబంధాలు తగులుతూ చదవడంలో ఆసక్తిని పెంచేవి. అందుకే ఆ వుత్తరాలను సహచరులు అపురూపంగా భద్రపర్చుకునేవాళ్లు.

1984లో ఆలకూరపాడులో విరసం నిర్వహించిన ప్రజాకళారూపాల వర్క్‌షాపుకు చేసిన సూచనలు, వాళ్లతో పంచుకున్న ఆలోచనలు విప్లవ రచయితల బాధ్యతలను పదే పదే గుర్తు చేస్తుంటాయి. దండకారణ్య గెరిల్లా రచయితలకు ప్రాణం ఆయన. ఆ రచయితల పత్రిక 'ఝుంకార్'కు దిక్సూచి ఆయన. అనేక కలం పేర్లతో ఆయన రాసేవాడు. 21వ శతాబ్దంలో మాత్రం ఆయన తన సాహితీ నిబద్ధతకు ప్రతీకగా 'అసిధార' పేరును స్థిరపర్చుకున్నాడు. మనకు 'అసిధార' కలం లోటు తీర్చుకోలేనిదే కానీ ఆయన రచనల స్ఫూర్తితో, ఆశయాల శక్తితో తీర్చుకోవలసినది కూడా.

ఆయన పార్టీ పరంగా చేసిన రచనలు అనేకం ఉన్నాయి. వివిధ సమస్యలపై వెంట వెంట స్పందించి రచనలు చేయడం ఆయన ప్రత్యేకత. పార్టీ పత్రికలకే కాకుండా బూర్జువా ప్రింటు మీడియాకు కూడా తన రచనలు పంపేవాడు. పార్టీపై, విప్లవోద్యమంపై కుహనా



## దేశభక్తి, అభ్యుదయ భావాలతో పెనవేసుకున్న బాల్యం

కామ్రేడ్ మల్లోర్జుల కోటేశ్వర్లు తెలంగాణలోని కరీంనగర్ జిల్లా పెద్దపల్లి పట్టణంలో 1954 నవంబర్ 26న జన్మించాడు. తల్లి మధురమ్మ, తండ్రి వెంకటయ్యలకు కోటేశ్వర్లు రెండవ సంతానం. ఆయన బాల్యం, హైస్కూల్ (హెచ్‌ఎస్‌సి) వరకు చదువు పెద్దపల్లిలోనే సాగాయి. ఆయనలో చిన్నప్పటి నుంచీ దేశభక్తి భావాలు మెండుగా ఉండేవి. ఆయన దేశరక్షణ కోసం ఒక సైనికున్ని కావాలని చాలా కోరుకునేవాడు. ఆయనలోని దేశభక్తి భావాలు ఆయన్ని కొంతకాలం ఆర్‌ఎస్‌ఎస్ వైపు ఆకర్షించాయి. ఖాకీ నిక్కర్ వేసుకొని కర్ర పట్టుకొని శ్రద్ధగా రోజూ శాఖకు వెళ్లేవాడు. కానీ, ఎక్కువ కాలం అందులో ఇమడలేకపోయాడు. దాని మతోన్మాద రాజకీయాలు, కుహనా దేశభక్తి అర్థమై దానికి దూరమయ్యాడు. ఆయన హైస్కూల్‌లో చదువుతుండగా ఎన్‌సిసిలో చేరి ఆయుధ శిక్షణ పొందాడు. చిన్నతనం నుంచీ శరీర దారుఢ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చేవాడు. క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవాడు. కర్రసాము నేర్చుకోవడానికి వెళ్లేవాడు.

తండ్రి ప్రజాస్వామ్య భావాలు, హేతుబద్ధ ఆలోచనలు కలవాడు. ముందు ముగ్గురు బిడ్డలను కోల్పోయిన తల్లి మిగిలిన ముగ్గురు మగపిల్లలను ఎంతో అపురూపంగా చూసుకునేది. తన భర్త దేశ స్వాతంత్ర్యోద్యమంలో తన నవయవ్వనాన్నీ, యావత్ ఆస్తులనూ ఇంధనంలా కరగదీసుకున్నాడు. మధురమ్మ పల్లెత్తు మాటైనా అడ్డుచెప్పకుండా ఆయన కష్టాల్లో తానూ భాగమైంది. ఆ కుటుంబం పిల్లల పెంపకంలో పడ్డ అనేక కష్టాలు ఎదుగుతున్న కోటన్నపై తీవ్ర ప్రభావాన్ని వేశాయి. తన తండ్రి వృధ్యాప్యంలో కేశోరాం సిమెంట్ కంపెనీలో గుమాస్తాగా కుదరడం, అక్కడ రామారావు లాంటి వెలమ దొరల అధికార దర్పాన్ని మౌనంగా భరించడం, అయినప్పటికీ ఆ దుర్మార్గ అధికారి కుంటిసాకులు చూపి నిర్దయతో ఉద్యోగం నుండి తీసేయడం, ఇంట్లో అమ్మ చేను, చెలకలు తిరిగి తిరిగి గడ్డి కోసుకొచ్చి, బర్ల పాలుపిండి, పిల్లల కడుపు కట్టి పాలు పెరుగు అమ్మిన డబ్బులతో వాళ్లను చదివించడానికి పడిన పాట్లు ఆయనెన్నడూ మర్చిపోలేదు. ఆయన తరచుగా ఇంటి వద్ద వ్యవసాయ పనుల్లో పాల్గొంటూ రైతుకూలీలతో కులాతీతంగా సహృదయంతో చెలిమి చేసేవాడు. ఆయన బాల్యం కష్టాల మధ్య సాగింది. కుల బంధనాల మధ్యనే అయినా అభ్యుదయ భావాల అండ దొరికింది.

## రాజకీయ రంగ ప్రవేశానికి తలుపులు తెరచిన యవ్వనప్రాయం

తండ్రి గాంధేయవాది గావడం, ఇంట్లో అన్ని పార్టీల వాళ్లతో ముఖ్యంగా కమ్యూనిస్టులతో సాగే చర్చల రాజకీయ వాతావరణం ఉండడం ఆయనను అభ్యుదయ భావాల వైపు నిలబెట్టాయి. నైజాం రజాకార్ల ఆగడాలు విన్న పిల్లల నెత్తురు ఉడుకెక్కేది. పెద్దలు మాట్లాడుకునే పిండారీల

దండు గూర్చి పిల్లలకు అర్థం గాకపోయేది. అయినా పిల్లలు వాళ్ల చర్చలన్నీ చెవి కోసుకొని వినేవాళ్లు. తండ్రి ఊరి గ్రంథాలయం నుండి అడవి బాపిరాజు, ప్రేమ్‌చంద్, చలం, కొడవటిగంటి కుటుంబరావు లాంటి ప్రముఖ ప్రగతిశీల సామాజిక రచయితల రచనలు తెచ్చుకొని చదివే అలవాటు ఉండడంతో పిల్లలకు వాటితో సాన్నిహిత్యం ఏర్పడింది. పితృస్వామ్యం, ఫ్యూడల్ విలువలు, సామాజిక అసమానతలు, చెడు వ్యసనాలు, రుగ్మతలను అసహ్యించుకుంటూ కోటన్న ఆలోచనలు అభ్యుదయం వైపు సాగాయి. తల్లిదండ్రుల నుంచి నిజాయితీని, ఎదుటివారిని గౌరవించడం, సామాజిక విలువలను కోటన్న నేర్చుకున్నాడు. చదువులో చురుకుగా వుండే కోటన్న హెచ్ఎస్‌సి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఆ రోజుల్లోనే ఆయన 40 రోజుల తీవ్ర టైఫాయిడ్ (విషజ్వరం) వ్యాధికి గురైన ఫలితంగా ఒక చెవి శాశ్వతంగా వినబడకుండా పోయింది.

అది 1969వ సంవత్సరం. 'వసంత కాలమేఘ గర్జన' రోజులు. తెలంగాణలో సరిగ్గా అదే సమయంలో మరో నిప్పు రాజుకుంది. 'జై తెలంగాణ' 'ఆంధ్రా గోబ్యాక్', 'ముల్కీ పద్ధతిని అమలు చేయాలి' అనే నినాదాలు మిన్నంటాయి. సమాజంలో అందరికన్నా ముందుగా ఈ నినాదాలు విద్యార్థి లోకాన్ని పోరుపథంలో నిలిపాయి. ఆ తర్వాత కార్మికులు, ఉద్యోగులు చేరారు. ఉద్యమం సమరశీలంగా సాగింది. దాదాపు 400 మంది వీరకిశోరాలు ఆనాటి వుద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు. ఈ ఉద్యమాన్ని మన పార్టీ మొదటి నుంచి సమర్థిస్తూ శక్తిమేరకు అందులో పాల్గొంది. పార్టీకి బలం ఉన్న చోట ప్రజలను సంఘటితపర్చి వారికి నాయకత్వం వహించింది. ఆ ఉద్యమంలోకి ఉరికిన వేలాది వీర కిశోరాలలో నవ యవ్వన ప్రాయంలోని కోటేశ్వర్లూ (అప్పటికి పార్టీ సంబంధాల్లోకి రానప్పటికీ) ఉన్నాడు. అనేక మిలిటెంట్ చర్యల్లో పాల్గొన్నాడు. ప్రత్యేక తెలంగాణ పోరాట రాజకీయాలే కామ్రేడ్ కోటన్నను క్రమంగా విప్లవ రాజకీయాల వైపు నడిపించాయి.

## ఉత్తేజకరమైన విప్లవ జీవితంలో తొలి అడుగులు

కామ్రేడ్ కోటన్న కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర (ఎస్ఆర్ఆర్) కళాశాలలో ప్రీ-యూనివర్సిటీ కోర్సు (పి.యు.సి.)లో చేరాడు. అప్పటికే ఆ కాలేజీకి నక్సల్బరి-శ్రీకాకుళ విప్లవ సందేశం చేరుకుంది. కోటన్నకు విప్లవ రాజకీయాలతో పరిచయం ఏర్పడి ఒక యువ విప్లవకారుల బృందంలో చేరిపోయాడు. పి.యు.సి.లో మంచి మార్కులతో ఉత్తీర్ణుడై బి.ఎస్‌సి. (గణితం)తో డిగ్రీ చదవసాగాడు. అప్పటికే ఆయన ఇల్లు ఎందరో విప్లవకారులకు ఆశ్రయంగా, విప్లవకార్యకలాపాల కేంద్రంగా మారింది.

1972 నాటికి నక్సల్బరీ-శ్రీకాకుళ విప్లవ కెరటం వెనుకపట్టు పట్టింది. మన పార్టీ వ్యవస్థాపక నాయకులలో ఒకరైన కామ్రేడ్ చారు మజుందార్ కలకత్తాలో ఒక ద్రోహి ఇచ్చిన



ఆయన ఎప్పుడూ గుర్తు చేసే విషయం : *"..... మన సంస్థ ఒక కుటుంబ బృందం గాదు, సన్నిహిత మిత్రుల సంఘం గాదు. ఇది శ్రామిక వర్గ రాజకీయ పార్టీ. వ్యక్తిగత, స్నేహ ప్రయోజనాలు మన ఆశయ ప్రయోజనాల మీద పైచేయి సాధించడం మనం ఒప్పుకోం....".*

## మహిళా కామ్రేడ్స్‌కు అండగా నిల్చిన ఆదర్శ నేత

కామ్రేడ్ కోటేశ్వర్లు మొదట పీడిత జనపక్షపాతి అయినందునే విప్లవోద్యమాన్ని ఎంచుకున్నాడు. ఈ దోపిడీ సమాజంలో పురుషుల కన్నా స్త్రీలు ఓ అణచివేత కాడిని అదనంగా మోస్తున్నారనీ దోపిడీ విముక్తితో పాటే వాళ్ల విముక్తి ముడిపడి ఉందనీ సైద్ధాంతికంగా నమ్మినవాడాయన. దోపిడీపై బాకులైన మహిళలు తమ నిత్య కార్యాచరణలో పితృస్వామ్యంపై సచేతనంగా పోరాడాలని కోరేవాడు. పార్టీలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై 1991లో దండకారణ్య ఫారెస్టు కమిటీ తరపున ఆయన రూపొందించిన లేఖ సదా చదవాల్సిన, ఆచరించవలసిన ముఖ్యమైన లేఖ. పితృస్వామ్య అణచివేతకు బలై, శారీరకంగా రక్తహీనతకు గురై, గెరిల్లా జీవితంలో మలేరియా బారిన పడుతూ బలహీనంగా ఉండే గెరిల్లా మహిళలకు 'స్పెషల్ ఫుడ్' ఇవ్వాలని పార్టీ ముందు ప్రతిపాదన పెట్టి మంజూరు చేయించిన తీరు ఆయన విశాల దృష్టిని ఎత్తిపడుతుంది. విప్లవ కార్యాచరణలో పదోన్నతి మొదలు, గ్రౌండ్‌లో సైనిక డ్రిల్స్ చేసే వరకూ వారిని పురుషులతో పోటీలో నిలబెట్టకుండా, విడిగానే ప్రోత్సహించి రాణింపజేసే విధంగా పార్టీ కృషి ఉండాలని ఎప్పుడూ బోధించేవాడు.

విప్లవోద్యమంలో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న మహిళా కామ్రేడ్స్‌ను వివిధ అంశాలపై ఇంటర్వ్యూ చేసి వివిధ పార్టీ పత్రికల్లో వాటిని ప్రచురించడంలో కామ్రేడ్ రాంజీ ఎంతో శ్రద్ధ తీసుకున్నాడు. అది వాళ్ల వుద్యమానుభవాలను పాఠకులకు అందించడంతో పాటు పార్టీలో పని చేస్తున్న మహిళా కామ్రేడ్స్‌కు ప్రోత్సాకరంగా కూడా వుండింది.

## కలాన్నీ, గళాన్నీ సైతం శత్రువుపై ఎక్కుపెట్టిన యోధుడు

కామ్రేడ్ కోటేశ్వర్లు ఏది రాసినా, మాట్లాడినా భావస్ఫోరకంగా ఉండడం ఆయన ప్రత్యేకత. ఆయన కలం కవితా జాలును సృష్టిస్తుంది. సున్నితమైన స్వభావం, భావోద్వేగమైన స్పందనలు, విరామం ఎరుగని కాలసారిణిలో ఒత్తిళ్లు లెక్కచేయని కార్యాచరణ ఆయన సొంతం. ఆయన నిరంతర చలనంలో జీవించాడు. మార్పులో పయనించాడు. ఆయన పనిలో ముందుండేవాడు. సహచరులనూ అదే కోరేవాడు. ప్రతి కామ్రేడ్ తనలో వుండే శక్తి సామర్థ్యాన్ని, సృజనాత్మకతను పూర్తిగా వెలికితీసేలా, అవి వుద్యమానికి ఉపయోగపడేలా ప్రోత్సహించేవాడు, ప్రేరేపించేవాడు. తను రాయడమే కాకుండా తోటి కామ్రేడ్స్‌తో రాయించడం, వాటిలో లోపాల్ని వివరించడం,

ఎవరిని ఎందులో ఎదిగించుకోవాలో గుర్తించడమే కాదు, తనెక్కడున్నా వాళ్లకు తగిన సహాయం, అవసరమైన సాహిత్యం అందేలా బాధ్యతగా వ్యవహరించేవాడు. అందుబాటులో ఉన్న కామ్రేడ్స్‌ను తప్పనిసరిగా కలిసేవాడు. తన సన్నిహిత సహచరుల నుండి, గెరిల్లాల నుండి వాళ్ల ప్రజాయుద్ధ అనుభవాలను, విప్లవ ప్రజా కమిటీల విశేషాలను సూక్ష్మస్థాయిలో అడిగి తెలుసుకునేవాడు. ఆయనను కలవడం అంటే తమకు ఎంతో ఇష్టమైన, తమను ప్రేమించే ఒక గొప్ప రాజకీయ గురువుతో కలిసినట్టుగా ప్రతి ఒక్కరూ భావించేవాళ్లు. తమకు తెలియని ఎన్నో విషయాలు చెప్పి, తమ లోపాలను గుర్తింపజేసి, తమలోని మంచిని భుజం తట్టి ప్రోత్సహించి మోటివేట్ చేసే నాయకుడిగా అందరూ ఆయనను అభిమానించే వాళ్లు. కలవడం వీలుకానపుడు కేడర్లను ఆయన ఉత్తరాల ద్వారా పలకరించేవాడు.

విప్లవ యుద్ధంలో క్షతగాత్రులైనవారి పట్ల ప్రత్యేక శ్రద్ధతో వైద్యం చేయించడానికి కృషి చేసేవాడు. వారి శారీరక స్థితికి తగిన పని కల్పించడం, ధైర్యాన్ని చెప్పడం ద్వారా ఆయన వాళ్లలో ఆత్మవిశ్వాసం నింపేవాడు. క్రూరమైన విప్లవ యుద్ధంలో సహచరులను కోల్పోయిన కామ్రేడ్స్‌ను గుండెల్లోకి తీసుకొని ఓదార్చడం, వాళ్ల కన్నీరు తుడవడం, విప్లవంపై, పార్టీపై, ప్రజలపై విశ్వాసం వుంచాలని వెన్ను తట్టి ధైర్యాన్నివ్వడం నేటికీ గుర్తు చేసుకునే సహచరులెందరో! సమస్యలతో సతమతమయ్యే పలువురు కామ్రేడ్స్ ఆ క్షణాన తమ మనస్సులో కామ్రేడ్ కోటన్న రూపాన్ని ఆవిష్కరించుకొని లేదా ఆయన తమను ఊరడిస్తూ, కొత్త ఆశలు నింపుతూ రాసిన ఉత్తరాలను పదే పదే చదువుకొని విప్లవ స్ఫూర్తిని నింపుకుంటారు.

ఆయన పార్టీలో చేరినప్పటి నుండీ తన ఆత్మీయులను సైతం విప్లవోద్యమంలోకి ఆకర్షించేందుకు ప్రత్యేకంగా కృషి చేశాడు. తనతో పాటు తన తమ్ముడిని కూడా విప్లవ కార్యకలాపాలలోకి తీసుకొచ్చి విప్లవోద్యమ కార్యకర్తగా, నేతగా తీర్చిదిద్దడంలో కామ్రేడ్ రాంజీ అందించిన ప్రోత్సాహం, తోడ్పాటు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయి. 1984లో విప్లవోద్యమంలో పూర్తికాలం కార్యకర్తగా పని చేస్తున్న ఒక కామ్రేడ్‌తో ఆయన పెళ్లి జరిగింది. ఆమెకు ఆయన ఎంతో తోడ్పాటు అందించేవాడు. ఆమె విప్లవోద్యమంలో ఒక ప్రముఖ నాయకురాలిగా ఎదిగేలా ఆయన అందించిన ప్రోత్సాహం ఎంతో గొప్పది. తమ తమ బాధ్యతల రీత్యా దూర ప్రాంతాల్లో వుంటూ, శత్రువు చేసే క్రూర దాడుల మధ్య తరచుగా కలవడం ఏ మాత్రం వీలు కాని పరిస్థితులలో విప్లవ ప్రయోజనాలే పరమావధిగా పని చేసిన ఆదర్శ జంట వాళ్లిద్దరిదీ. తన తల్లికి ఆయన పత్రికాముఖంగా రాసిన వుత్తరాలు ఆమెకూ, ఆమె లాంటి తల్లులందరికీ విప్లవ సందేశాన్ని అందించి, వుద్యమ పరిస్థితిని అవగతం చేయించే ప్రయత్నమే కాకుండా ఆయన లోని మానవీయ స్పర్శకు నిదర్శనంగా నిలుస్తాయి.



సమాచారంతో అరెస్టయి పోలీసుల చిత్రహింసలను 12 రోజులు నిబ్బరంగా ఎదుర్కొని అమరుడై భారత నూతన ప్రజాతంత్ర విప్లవ పథనిర్దేశకుడిగా చరిత్రకెక్కాడు. 1969-72 మధ్య అనేక మంది పార్టీ నాయకులు కామ్రేడ్స్ సరోజ్‌దత్తా, పంచాది కృష్ణమూర్తి, వెంపటాపు సత్యం, ఆదిబట్ల కైలాసం, డాక్టర్ దేవినేని మల్లిఖార్జున్, డాక్టర్ చాగంటి భాస్కర్, తామాడ గణపతి, నిర్మల, అంకమ్మ, సరస్వతి లాంటి వీరవనితలెందరో శత్రువు ఫాసిస్టు దాడుల్లో నేలకొరిగారు.

నక్సల్బరీ వెనుకంజతో పార్టీలో ద్రోహులు, రెనగేడ్లు విజృంభించారు. అతివాద, మితవాద అవకాశవాద పంథాలు పార్టీని అనేక చీలికలకు గురిచేశాయి. అయితే, నిజాయితీ గలిగిన విప్లవశక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ నాయకత్వంలో చిత్తశుద్ధితో అతివాద, మితవాద పంథాలకు వ్యతిరేకంగా సైద్ధాంతిక పోరాటాన్ని ఎక్కుపెట్టి 'గతాన్ని సమీక్షించి సాయుధ పోరాటాన్ని పురోగమింపజేద్దాం' (ఆత్మవిమర్శనా రిపోర్టు-ఎస్‌సిఆర్)పై ఆధారపడి విప్లవశక్తుల పునరేకీకరణకు కృషిని కొనసాగించాయి. ఫలితంగా విప్లవ ప్రజాసంఘాల నిర్మాణానికి దారులు తెరుచుకున్నాయి. తొలుత రచయితల సంఘం, ఆ తర్వాత విప్లవ విద్యార్థి సంఘాల నిర్మాణానికి పార్టీ నాయకత్వం పూనుకుంది. పౌరహక్కుల సంఘాల నిర్మాణాన్ని ప్రోత్సహించింది.

ఈ క్రమంలో కామ్రేడ్ కోటన్నకు విప్లవ పార్టీ నాయకత్వంతో, సాహితీ మిత్రులతో అప్పటికే ఏర్పడిన పరిచయాలు క్రమంగా పటిష్టమయ్యాయి. తన విద్యార్థి మిత్ర బృందంతో కలిసి మిలిటెంట్ కార్యక్రమాలకు పూనుకున్నాడు. 1973లో ఆగస్టు 15 బూటకపు స్వాతంత్ర్య వేడుకలను బహిష్కరించాల్సిందిగా తొలిసారిగా కాలేజీలో కార్యక్రమం తీసుకొని మూడు రంగుల జండాను తగులబెట్టిన చర్యలో కామ్రేడ్ కోటన్న మిలిటెంట్‌గా పాల్గొన్నాడు. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా విద్యార్థి లోకంలో సంచలనాన్ని సృష్టించింది. ఆ క్రమంలో విప్లవ కార్యక్రమాలలో భాగంగా అరెస్టయ్యాడు. కామ్రేడ్ కోటేశ్వర్లు అవిశ్రాంత విప్లవ ప్రస్థానంలో అది తొలి అరెస్టు.

## అప్రతిహతంగా సాగిన విప్లవ ప్రస్థానం

కామ్రేడ్ కోటేశ్వర్లు బి.ఎస్‌సి. చివరి సంవత్సరంలో ఉండగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా చురుగ్గా వ్యాపింప చేయసాగాడు. జిల్లాలోని మంథని, పెద్దపల్లి జూనియర్ కళాశాలలు, జమ్మికుంట ఆదర్శ డిగ్రీ కళాశాల విప్లవ విద్యార్థి కేంద్రాలుగా మారసాగాయి. అప్పటికే ఆయనకు వరంగల్ సాహితీ మిత్రులతో ఏర్పడిన అనుబంధం చిక్కనవసాగింది. కరీంనగర్ కేంద్రంగా సాహితీ కార్యక్రమాలు జోరయ్యాయి. విద్యుల్లత, మరో ఝుంఝు, మార్చ్ కవితా సంకలనాలు వెలుగు చూశాయి. జిల్లాలో పౌరహక్కుల ఉద్యమం పురుడు పోసుకుంది. జిల్లాలో ప్రగతిశీల, విప్లవ మేధావులతో,

న్యాయవాదులతో, నిజాయితీ కోల్పోని పాత తెలంగాణ పోరాట కాలం నాటి కమ్యూనిస్టులతో కామ్రేడ్ కోటేశ్వర్లు విస్తృతంగా సంబంధాలు ఏర్పర్చుకున్నాడు. శ్రీశ్రీ మహాప్రస్థానం ఆయనకు కంఠస్థంగా మారింది. ఇంటికి సృజన, జీవనాడి, ఫ్రాంటియర్, పిలుపు పత్రికలు రావడమే గాకుండా ఇంట్లో ఇతర విప్లవ సాహిత్యం కూడా చోటుచేసుకుంది. ఆయన తన తల్లితో మాక్సిం గోర్కీ నవల 'అమ్మ'ను చదివించి అందులోని పావెల్ పాత్రను గొప్పగా వర్ణించేవాడు. ఆ కాలంలో యువతపై నక్సల్బరీ-శ్రీకాకుళ పోరాటాల ప్రభావాలే కాకుండా, వీర వియత్నాం విప్లవ ప్రభావం, సాంస్కృతిక విప్లవ ప్రభావం మెండుగా పడింది. ఆ యువతరానికి ఒక చురుకైన ప్రతినిధి కామ్రేడ్ కోటేశ్వర్లు.

1974లో ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన కామ్రేడ్ జార్జిరెడ్డిని మతోన్మాద శక్తులు పాశవికంగా హత్య చేశాయి. ఆయన త్యాగం విప్లవ విద్యార్థులందరికీ స్ఫూర్తిగా నిలిచింది. 1974 అక్టోబర్‌లో రాడికల్ విద్యార్థి సంఘం (ఆర్.ఎస్.యు.) ఆవిర్భావం జరిగింది. 1975 ఫిబ్రవరి 23-24 తేదీలలో హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ రాడికల్ విద్యార్థి సంఘం తన ప్రథమ మహాసభలను జరుపుకుంది. దీనికి జిల్లా నుంచి కోటేశ్వర్లు పెద్దయెత్తున విద్యార్థులను కదలించాడు.

ఆదిలాబాద్‌కు చెందిన కామ్రేడ్స్ భూమయ్య, కిష్టాగౌడ్ అనే విప్లవ సానుభూతిపరుల వురిశిక్షల రద్దుకై రాడికల్ విద్యార్థి సంఘం సహా ఇతర విప్లవ, ప్రగతిశీల విద్యార్థి సంఘాలు, మేధావులు, పత్తిపాటి వెంకటేశ్వర్లు, కె.జి.కన్నబిరాన్ లాంటి ప్రముఖ న్యాయవాదులు, హక్కుల సంఘాలు పెద్దయెత్తున కదిలాయి. ఇందులో కామ్రేడ్ కోటేశ్వర్లు క్రియాశీలంగా, చురుగ్గా పాల్గొన్నాడు. వెల్లువెత్తిన నిరసనల్ని లెక్కచేయని పాలకులు ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో 1975 డిసెంబర్ 1 అర్ధరాత్రి నిర్దాక్షిణ్యంగా వారిరువురినీ ఉరి తీశారు.

1975 జూన్ 26 నుంచి మొదలైన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) కాలంలో దేశమే జైలుగా మారింది. పౌర, ప్రజాస్వామ్య హక్కులు అడుగంటిపోయాయి. కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో అధిక సంఖ్యలో విప్లవ పార్టీల కార్యకర్తలు, నాయకత్వం రహస్య జీవితానికి వెళ్లారు. పోలీసులకు పట్టుబడినవారు రకరకాల చిత్రహింసలనుభవించి కటకటాల పాలయ్యారు. వరంగల్ ఇంజనీరింగ్ కాలేజికి చెందిన కామ్రేడ్ సూరపనేని జనార్ధన్‌తో పాటు మురళీమోహన్, ఆనందరావు, సుధాకర్‌లను గిరాయిపల్లి అడవుల్లో పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చివేశారు. విప్లవ రచయితలు, విప్లవ విద్యార్థులు, కవులు, కళాకారులు, ప్రజాస్వామిక మేధావులు, న్యాయవాదులు చాలామంది కటకటాల పాలయ్యారు. నక్సల్బరీ వెనుకంజ తర్వాత రహస్య జీవితానికి వెళ్లిన నవతరానికి నిజంగా అది ఒక పెద్ద పరీక్షా కాలమే. వాళ్ల విప్లవ నిబద్ధతను, నిమగ్నతను ఆనాటి అత్యంత కఠిన పరిస్థితులు నిగ్గుతేల్చాయి.



కే.జి. సత్యమూర్తి తదితర అవకాశవాదులు సృష్టించిన సంక్షోభాన్ని రాజకీయంగా ఎదిరించి పార్టీని సమైక్యంగా, విప్లవ పంథాపై దృఢంగా నిలబెట్టడానికి ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశాడు. 1991లో ఆనాటి పార్టీ కార్యదర్శి కొండపల్లి సీతారామయ్య స్వయంగా అవకాశవాదానికి గురై మరో సంక్షోభానికి కారకుడైన సందర్భంగా కూడా కామ్రేడ్ కోటన్న విప్లవ పక్షం వైపు దృఢంగా నిలబడ్డాడు. ఆ అంతర్గత పోరాటం ఫలితంగా కే.ఎస్.తో పాటు బందయ్య, ప్రసాద్ తదితర అవకాశవాదుల్ని పార్టీ నుండి బహిష్కరించి నూతన యువ నాయకత్వం ముందుకు వచ్చింది. 1980 దశకంలో ఏపీలో మితవాద అవకాశవాదులతో జరిగిన సైద్ధాంతిక పోరాటంలో, పశ్చిమ బెంగాల్‌లో నయా రివిజనిస్టులతో నిరంతరం సైద్ధాంతిక-రాజకీయ పోరాటాన్ని నిర్వహించడంలో, 2002లో అప్పటి పశ్చిమ బెంగాల్ రాష్ట్రకమిటీ కార్యదర్శి మాణిక్ ముందుకు తెచ్చిన అవకాశవాద రాజకీయాల్ని ఓడించడంలో కామ్రేడ్ కోటన్న పోషించిన పాత్ర ఎంతో గొప్పది. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర శాఖలో తలెత్తిన వివిధ సమస్యలపై ప్లీనంలను నిర్వహించి వాటి పరిష్కారానికి కృషి చేశాడు. ఈ సైద్ధాంతిక పోరాటాల సందర్భంగా డాక్యుమెంట్లను, బుక్‌లెట్స్‌ను రూపొందించడంలో, వివిధ పత్రికల్లో చర్చలను నిర్వహించడంలో ఆయన కృషి ఎంతో వుంది. 2004లో రెండు పార్టీల విలీనం తర్వాత పశ్చిమ బెంగాల్‌లో మునుపటి రెండు పార్టీల నుండి వచ్చిన పార్టీ శ్రేణుల మధ్య బలమైన ఐక్యతను నెలకొల్పడానికి ఆయన ఎంతో కృషి చేశాడు. మొత్తంగా చూసినపుడు భావజాల, సైద్ధాంతిక, రాజకీయ విషయాలపై గట్టి పట్టును కలిగి వుంటూ నిరంతరం అధ్యయనం కొనసాగిస్తూ పార్టీ పంథాను అభివృద్ధి చేయడంలో, దాన్ని సంరక్షించుకోవడంలో కామ్రేడ్ కోటన్న మహత్తర పాత్ర పోషించాడు. అన్ని రకాల అభివృద్ధి నిరోధక సిద్ధాంతాలను దృఢంగా ఎదుర్కొన్న మార్క్సిస్టు సైద్ధాంతిక యోధుడాయన. ఈ క్రమంలో మన పార్టీకి చెందిన అన్ని డాక్యుమెంట్లతో పాటు 'వ్యూహం-ఎత్తుగడలు' డాక్యుమెంట్‌ను సంపద్వంతం చేయడంలో కూడా ఆయన అవిరళ కృషి చేశాడు.

## అభిమానం, ఆత్మీయత, ఆప్యాయతల కలబోత కామ్రేడ్ రాంజీ

కామ్రేడ్ రాంజీ పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఒక నాయకుడిగానే కాకుండా అత్యంత ప్రేమాస్పదుడుగా, ఆత్మీయుడుగా మెలిగే వాడు. ఏ వయస్సు వాళ్లతోనైనా, ఎలాంటి సామాజిక నేపథ్యం గలవాళ్లతోనైనా, మహిళలయినా, పురుషులైనా అందరితో ఆయన కలగలిసి పోయేవాడు. తనెక్కడున్నా అందరికీ గుండె లోతుల్లోంచి ఆత్మీయతను పంచడం ఆయన ప్రత్యేకత. తన 38 సంవత్సరాల విప్లవ జీవితంలో వేలాది మంది పార్టీ కేడర్లతో అభిమానాన్ని, ఆప్యాయతను పెంచుకున్న, పంచుకున్న నాయకుడాయన. కేడర్ల అవసరాలను తెలుసుకోవడమే గాకుండా వాటిని బాధ్యతగా గుర్తు పెట్టుకొని తీర్చేవాడు. ఎవరితో ఏ పని చేయించాలో,

శిక్షించాలన్నాడు. శత్రువు రకరకాల ముసుగులలో పంపే వేగులను ప్రజలలో బహిరంగపర్చి నేర తీవ్రతను బట్టి శిక్షలు విధించాలన్నాడు. దొంగచాటుగా గ్రామాలపైకి దాడులకు వచ్చే పోలీసు, పారామిలటరీ బలగాలకు ప్రజా సాయుధ ప్రతిఘటన, బూబీట్రాప్‌లు, మందుపాతరలే మందన్నాడు. శత్రువు ఏర్పరుస్తున్న అదనపు పోలీసు క్యాంపులను దెబ్బతీసి ప్రజలకు, ప్రజాపాలనకు రక్షణ కల్పించడానికి సిల్దాలే మార్గం అన్నాడు. శత్రువు మనల్ని కుదించాలని చూస్తే మనం విస్తరించాలన్నాడు. లాల్‌గఢ్, రాంగఢ్, ధర్మపురి, కోత్వాలి, మధుపుర్, పాలైబనీ, గ్వాల్‌తోర్, సరెంగ, బిన్‌పుర్, ఝూర్‌గ్రామ్, లోధాషులి, గోపివల్లభపూర్, నయాగ్రామ్, సంక్రెయిల్‌లకు ఉద్యమాన్ని విస్తరింపజేశాడు. శత్రువర్గాల మధ్య తలఎత్తే అంతర్గత వైరుధ్యాలను చాకచక్యంగా వినియోగించుకోవాలన్నాడు. శత్రు ప్రచార యుద్ధాన్ని విప్లవ ప్రచార యుద్ధంతో తిప్పికొట్టాలన్నాడు. అందుకు శత్రు వర్గాల చేతుల్లోని మీడియాతో సహా విప్లవ పత్రికలు, సాహిత్యం ప్రచార ఆయుధాలు గావాలన్నాడు. 1980ల తొలినాళ్లలో ఆంధ్రప్రదేశ్ పార్టీ రాష్ట్ర కమిటీ నాయకత్వంలో ఏర్పడిన 'ఎజిటేషన్ అండ్ ప్రాపగాండా కమిటీ' (ఏపిసి)కి ఆయన బాధ్యుడు. ఆనాటి నుంచి చివరి వరకూ ఆయన ప్రచార యుద్ధానికి తగిన ప్రాముఖ్యతనిస్తూ ఎత్తుగడలు రూపొందించి సృజనాత్మకంగా అమలు చేశాడు. విప్లవకారులకు సొంత ప్రసార సాధనాలు ఉండాలనీ ఆరాటపడ్డాడు. మన గెరిల్లా జోన్లు వాటిని సమకూర్చుకోవాలని బలంగా కోరుకున్నాడు. శత్రువు తలపెట్టిన బహుముఖ యుద్ధాన్ని ప్రతిఘటనతో తిప్పికొట్టి ఓడించాలన్నాడు.

లాల్‌గఢ్ ఉద్యమంలో వీర కిశోరాల్లా నిల్చి, శత్రువుతో సాహసంగా తలపడి దాదాపు 70 మంది భద్రతా బలగాల జవాన్లను హతమార్చి, మరో 50 మందిని గాయపర్చి వారి నుంచీ 82 ఆయుధాలను స్వాధీనం చేసుకున్న ప్రతిఘటనా చర్యలకు నాయకత్వం వహించిన ప్రజాయుద్ధ వీరులు కామ్రేడ్స్ ఉమాకాంత్ మహతో, శశిధర్ మహతో, సిద్ధూ–కానూ మిలీషియా సుప్రీం కమాండర్ ద్వితీయ సిధూ సొరేన్‌లు; ప్రజా వుద్యమ నేత లాల్‌మోహన్ టుడు సహా దాదాపు 160 మంది విప్లవకారులు నేలతల్లి విముక్తి కోసం జంగల్‌మహల్‌లో తమ నెత్తుర్లు చిందించారు. ఆ పోరు బిడ్డలందరికీ తాను రుణపడి వున్నానంటూ వారి బాటలో ఆయన చివరి వరకూ నడిచాడు.

## అంతర్గత పోరాటాల్లో దృఢంగా నిలిచిన విప్లవయోధుడు

కామ్రేడ్ కోటేశ్వర్లు పార్టీలో వివిధ సందర్భాల్లో తలెత్తిన అంతర్గత పోరాటాల్లో విప్లవ పక్షం వైపు దృఢంగా నిలబడుతూ అతి, మితవాద అవకాశవాదాల్ని, విచ్ఛిన్నకారుల్ని నిక్కచ్చిగా వ్యతిరేకించాడు. పార్టీ పంథాపై రకరకాల రివిజనిస్టులు, అవకాశవాదులు చేసే దాడుల్ని ఒక సైద్ధాంతిక యోధుడిగా ఎదుర్కొన్నాడు. 1985లో మునుపటి పీపుల్స్‌వార్ పార్టీలో



అలాంటి కఠిన పరిస్థితులను ఎదుర్కొన్న వారిలో కామ్రేడ్ కోటేశ్వర్లూ వున్నాడు.

20 నెలల ఫాసిస్టు ఎమర్జెన్సీ కాలంలో పార్టీ కార్యకర్తలు రహస్య జీవితం గడిపారు. ప్రజాపునాదిని ఏర్పర్చుకోవడానికి ఉపాధ్యాయులుగా, నాటు వైద్యులుగా, బట్టలుతికి ఇస్త్రీ చేసే లాండ్రి వాళ్లుగా వివిధ కవర్లలో గ్రామాల్లోకి వెళ్లి పనిచేశారు. అయితే నిర్బంధం వల్ల వారికి పార్టీ కాంటాక్టులు సరిగా ఉండేవి కావు. వాళ్లు ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. విప్లవావసరాల కోసం తమ వ్యక్తిగత వస్తువులు – గడియారాలు, సైకిళ్లు లాంటివి కుదువ బెట్టడమో, అమ్ముకోవడమో చేసి ఖర్చులు వెళ్లదీసుకునే వారు. విప్లవాభిమానులు సమకూర్చిన అతి కొద్దిపాటి డబ్బును లేదా అప్పు చేసి తెచ్చుకున్న చిన్న మొత్తాలను వాళ్లు పొదుపుగా వాడుకునేవారు. వాళ్ల ఉనికి ఏమాత్రం బయటకు పొక్కినా అది ప్రాణాంతకంగానే మారేది. రష్యాలోని విప్లవ పార్టీ అనుభవించిన స్టోలోపిన్ నిర్బంధాన్ని తలపించే రోజులవి. ఆ నిర్బంధానికి తలవంచని వారిలో కామ్రేడ్ కోటేశ్వర్లూ ఉన్నాడు. వాళ్ల రాజకీయ విప్లవ నిబద్ధత, నిమగ్నత, అధ్యయనం, ఆశయాల పట్ల అంకితభావం, త్యాగ సంసిద్ధత ఈనాటి తరానికి గొప్ప ఆదర్శాలుగా నిలుస్తాయి. ఇలాంటి పరిస్థితులలోనే 1977 జనవరిలో పార్టీ నాయకత్వం అత్యంత రహస్యంగా నాగపూర్ నగరంలో 'తెలంగాణ రీజినల్ కాన్ఫరెన్స్'ను జయప్రదంగా జరుపుకుంది. 1974లో సిఓసి రూపొందించిన 'విప్లవానికి బాట' డాక్యుమెంట్‌ను ఈ కాన్ఫరెన్స్ ఆమోదించింది. అతివాద ఎత్తుగడలను సమీక్షించి వాటి నుంచి బయటపడడానికి ప్రజాపంథాపై ఆధారపడి సరైన ఎత్తుగడలతో ఆచరణలోకి వెళ్లేందుకు ఈ కాన్ఫరెన్స్ ఒక మలుపు లాంటిది. దానిపై ఆధారపడి ఎమర్జెన్సీ చీకటి రోజుల్లోనే పార్టీ కార్యకర్తలు ఆర్గనైజర్లుగా గ్రామీణ ప్రాంతాలలో కేంద్రీకరించి పనిచేశారు. ఆ సమయంలో కామ్రేడ్ కోటేశ్వర్లుకు సిరిసిల్లా తాలూకాలోని మరిమడ్ల ప్రాంతం బాధ్యతలు ఇచ్చారు. ఈ స్థితిలో ఎమర్జెన్సీ ఫాసిస్టు నిర్బంధానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజాగ్రహం వెల్లువెత్తడంతో 1977 మార్చిలో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీని ఎత్తివేసింది.

## ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఆర్గనైజర్

సిరిసిల్ల ప్రాంతంలో రైతాంగ ఆర్గనైజర్‌గా బాధ్యతలు చేపట్టిన కామ్రేడ్ కోటేశ్వర్లు అనతి కాలంలోనే అరెస్టయ్యాడు. యాదృచ్ఛికంగా ఎమర్జెన్సీ ఎత్తివేసిన రోజునే ఆయన అరెస్టు కావడంతో ప్రాణాలకు ముప్పు (బూటకపు ఎన్‌కౌంటర్) తప్పింది. మూడు మాసాల లోపే కామ్రేడ్ కోటేశ్వర్లు జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యాడు.

ఎమర్జెన్సీ చీకటి రోజులలో ఇందిరమ్మ రాజ్యం అమలు చేసిన ఘాతుకాలపై విచారణ కమిటీల వెల్లువెత్తింది. చివరకు ఇందిరమ్మను కూడా కొద్దిసేపైనా లాకప్పులోకి తోయక తప్పని ప్రజా నిరసన ఆనాటిది. అలాంటి పరిస్థితులలో ప్రభుత్వం గిరాయిపల్లి బూటకపు

ఎన్‌కౌంటర్‌పై విచారణకు భార్గవ కమీషన్‌ను నియమించింది. అనధికార కమిటీగా ముంబయి హైకోర్టు మాజీ న్యాయమూర్తి వి.ఎం. తార్కుండే అధ్యక్షతన తొమ్మిది మంది ప్రముఖ న్యాయవాదులు, మేధావులతో కూడిన కమిటీ ఏర్పడింది. ఆ 'ఎన్‌కౌంటర్' గురించిన వాస్తవాలు సేకరించి తార్కుండే కమిటీ ద్వారా భార్గవ కమీషన్ ముందు పెట్టడానికి తీవ్రంగా కృషి చేసిన రాడికల్ విద్యార్థి నాయకులలో కామ్రేడ్ కోటేశ్వర్లు ఒకరు.

1977 ఆగస్టులో నక్సల్బరీ వెల్లువ అందించిన పాఠాల వెలుగులో ఎ.పి.ఎస్.సి. నిర్దిష్ట పరిస్థితికి తగిన నూతన ఎత్తుగడలు రూపొందించిన నేపథ్యంలో విప్లవ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ఊపందుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రాడికల్ విద్యార్థి సంఘం బలపడసాగింది. జిల్లా, తాలూకా ముఖ్య పట్టణాలలోని విద్యాసంస్థలన్నింటిలో రాడికల్ విద్యార్థి సంఘం ఒక నూతన శక్తిగా ఆవిర్భవించింది.

1978 ఫిబ్రవరిలో ఆర్ఎస్‌యు రెండవ రాష్ట్ర మహాసభలు హన్మకొండలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఉత్సాహంగా జరిగాయి. అందులో పార్టీ తరఫున వక్తగా కామ్రేడ్ కోటేశ్వర్లు వర్తమాన రాజకీయ పరిస్థితులలో విప్లవ విద్యార్థుల కర్తవ్యం, బూటకపు ఎన్నికల బహిష్కరణలపై ఉత్తేజకరంగా ఉపన్యసించాడు. మహాసభ ఇచ్చిన పిలుపు నందుకొని వేసవి కాలంలో 'గ్రామాలకు తరలండి' క్యాంపెయిన్ల ద్వారా వందలాది విద్యార్థి-యువజనులు 'దున్నేవారికే భూమి' నినాదాన్ని పల్లెల్లోకి ఉత్సాహంగా తీసుకెళ్లారు. అప్పటి నుండి యేటా గ్రామాలకు తరలండి వేసవి క్యాంపెయిన్‌లు జరగడం ఒక విప్లవ సాంప్రదాయంగా కొనసాగింది. విద్యార్థి-యువజనులకు రాజకీయ తరగతులు బోధించి వారిని గ్రామాలకు తరలించడంలో కామ్రేడ్ కోటేశ్వర్లు విశేషమైన కృషి జరిపాడు. బహిరంగంగా పని చేయడానికి అనువుగా వున్న ఆనాటి వాతావరణాన్ని విప్లవోద్యమ నిర్మాణానికి మరింత శక్తివంతంగా వినియోగించుకోవడానికి తాను పార్టీ సలహాపై హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లా కోర్సులో (న్యాయ శాస్త్ర విద్య) చేరాడు.

1979లో రాడికల్ యువజన సంఘం, దాని తర్వాత 1981లో ఆంధ్రప్రదేశ్ రైతుకూలి సంఘం ఒకదాని వెంట మరొకటి ఉనికిలోకి వచ్చాయి. పల్లెల్లో విప్లవ కార్యక్రమాలు తీవ్రతరమయ్యాయి. తరతరాలుగా దొరల గడీలలో వెట్టిచాకిరీతో నడుంలు కుంగిపోయిన రైతాంగం విప్లవ రాజకీయాలతో సంఘటితం కాసాగింది. 'బాంచెన్, కాల్మొక్త' అంటూ తెలంగాణ పల్లె దొరతనానికి తరతరాలుగా బలవుతూ వస్తున్న బడుగు వర్గాల జీవితాల్లో ఆత్మగౌరవంగా బతకాలనే రాజకీయాలు వినబడడం వారికి ఎంతో ఊరటనిచ్చింది. దొరల గడీలలో వాళ్ల అత్యాచారాలకు, ఆగడాలకు బతుకు బలై కుమిలి కుమిలి ఏడ్చే పల్లె పడుచులకు విప్లవ రాజకీయాలు అండగా నిలిచాయి. పాలేర్ల జీతాల పెంపుదల, పోరంబోకు, బంచరాయి,



లాల్‌గఢ్ ఉద్యమాన్ని అనతి కాలంలోనే బెంగాల్‌లో తిరిగి 1970ల నాటి విప్లవ ప్రాంతాలైన సువర్ణముఖి నదీ తీరం వరకూ, గోపీవల్లభపూర్ జిల్లా సరిహద్దు వరకూ విస్తరించారు. ఉవ్వెత్తున లేచిన లాల్‌గఢ్ విప్లవ కెరటం నాటి నక్సల్బరీని స్ఫురణకు తెచ్చింది. లాల్‌గఢ్ కలకత్తాకు తరలివెళ్లింది. ఢిల్లీ, కలకత్తా, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్ సహా అనేక పట్టణాల విద్యార్థులను, మేధావులను, ప్రజాస్వామికవాదులను, ఆదివాసీ హితోభిలాషులను లాల్‌గఢ్ ఆకర్షించింది. ఆహ్వానించింది. చిత్ర నిర్మాతలను, కవులను, కళాకారులను, పాత్రికేయులను లాల్‌గఢ్ కదలించింది. ఈశాన్య రాష్ట్రాల పోరాట ప్రజలను ఆలోచింపజేసింది. 'లాల్‌గఢ్ ఒంటరిగా లేదు, లాల్‌గఢ్ వెంట మేమున్నాం' అంటూ లాల్‌గఢ్ ప్రజా పోరాటాల సంఘీభావ కమిటీలు దేశవ్యాపితంగా ఉనికిలోకి వచ్చాయి. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రంగా ఈ సంఘీభావోద్యమ నిర్మాణానికి కామ్రేడ్ కిషన్‌జీ తన వంతు కృషి చేశాడు.

లాల్‌గఢ్ ప్రజా తిరుగుబాటును రూపుమాపడానికి హర్మద్ వాహిని, కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు, కోబ్రా లాంటి ప్రత్యేక కమాండోలు వేల సంఖ్యలో అడవుల్లో, గ్రామాల్లో నిండిపోయాయి. ప్రజల కదలికలను నియంత్రించసాగాయి. వాహనాల రాకపోకలను అడ్డుకోసాగాయి. రైలు పట్టాలను పీకేయడం, భారీ కుట్రలతో జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్ లాంటి ప్రయాణీకుల రైలు దుర్ఘటనలకు ఒడిగట్టి ప్రజల ప్రాణాలు బలిగొనడం లాంటి అమానుషమైన చర్యలకు పాల్పడడం, విప్లవోద్యమంపై విషం కక్కుతూ మీడియా బ్యారన్‌ల అండతో, కలం రాతగాళ్ల కవ్వింపు రచనలతో ప్రచార, ప్రసార సాధనాల విస్తృత దుర్వినియోగానికి పాల్పడడం, డబ్బు ఆశలతో సరెండర్ పాలసీలను ప్రకటించడం, పోలీసు ఇన్ఫార్మర్లను ఊరూరా ఏర్పాటు చేసుకోవడం, కోవర్టులను ప్రవేశపెట్టి నాయకత్వ హత్యలకు పథకాలను రూపొందించడం సహా రకరకాల దారుణాలకు ఒడిగట్టారు. కేంద్ర హోంమంత్రి చిదంబరం, హోం కార్యదర్శి జికె పిళ్లైలు లాల్‌గఢ్ ఉద్యమాన్ని రూపుమాపడానికి ఎన్నో కుట్రలకు, కుహకాలకు పాల్పడ్డారు. ప్రజలను, ప్రజాస్వామికవాదులను, పార్లమెంటు, రాజ్యాంగాల పట్ల భ్రమలున్న వాళ్లను పక్కదార్లు పట్టించడానికి మావోయిస్టులతో చర్చలంటూ వాతావరణం వేడెక్కించారు. వాళ్ల ఎల్ఐసీ విధానాల్లో భాగంగానే బూటకపు ఆర్థిక సంస్కరణలను సివిక్ ఆక్షన్ ప్రోగ్రాంల పేరుతో గుప్పించారు. ఇవన్నీ 2009 జూన్ నుంచీ తీవ్రమయ్యాయి. గ్రీన్ హంట్ సైనిక దాడుల ప్రయోగానికి లాల్‌గఢ్ ఒక ప్రయోగశాల (డ్రెస్ రిహార్సల్) అంటూ జికె పిళ్లై బహిరంగంగానే ప్రకటించాడు.

శత్రువు వ్యూహానికి ప్రతివ్యూహం రచించడంలో, వాడి ఎత్తుగడలకు ప్రతిఎత్తుగడలు రూపొందించడంలో అనుభవం గల కామ్రేడ్ కిషన్‌జీ శత్రు దాడులను తిప్పికొట్టడానికి తగిన ఎత్తుగడలు రూపొందించాడు. గ్రామాల్లో తిష్టవేసిన హర్మద్ గూండాలను ప్రజాకోర్టులలో

సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తిరుగుబాటు చేసిన వీర ఆదివాసీ సోదరులు వాళ్లు) విద్యార్థులు, మహిళలు, రైతులు, యువత సంఘటితమయ్యారు. పోలీసుల అత్యాచారాలకు వ్యతిరేకంగా మొదలైన పోరాటం క్రమంగా పీడిత ప్రజల న్యాయమైన సమస్యలన్నింటిపైనా సమరశీల పోరాటాలుగా అభివృద్ధి చెందింది. అధిక ధరలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కావాలన్నారు. విద్యాలయాల నుంచి పోలీసు క్యాంపులు ఎత్తివేయాలన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్లు నిలివేయాలన్నారు. గ్రీన్ హంట్ సైనిక దాడిని ఉపసంహరించాలన్నారు. సెజ్‌ల నిర్మాణాన్ని ఆపాలన్నారు. మరోవైపు వాళ్లు ముందుగా తమ కనీస అవసరాలను తామే తీర్చుకోవడానికి పూనుకున్నారు. అక్కడి ప్రజా నిర్మాణాలు ప్రజలకు విద్య, వైద్యం కల్పించడమే గాకుండా ప్రజా పంపిణీ వ్యవస్థను కట్టుదిట్టం చేసి తమ చేతుల్లోకి తీసుకున్నాయి. ముప్పయి యేళ్లుగా సోషల్ ఫాసిస్టులు బాకాలూదుతున్న 'ప్రజా పాలన' అంతమై పీడిత, తాడిత ప్రజలు విప్లవ పంథాలో తమ పాలన తామే చూసుకోసాగారు. ప్రజలు తమ సాహసిక పోరాటాలతో, అసమాన త్యాగాలతో నూతన చరిత్రను నిర్మించుకోసాగారు. దీనికి కామ్రేడ్ కిషన్‌జీ అందించిన మార్గదర్శకత్వం కొనియాడదగినది.

ముప్పయి యేళ్లుగా తమను అనేక హింసా, యాతనలకు గురి చేసిన సోషల్ ఫాసిస్టు గూండాలను ప్రజలు బజార్లోకి ఈడ్చారు. ఆ గుండాల ఘాతుకాలకు నిలయాలుగా మారిన వారి పార్టీ కార్యాలయాలను ప్రజలు కసితీరా గడ్డపారలతో బెడ్డ-బెడ్డ పెకలించి కూల్చివేశారు. వారి పార్టీ కార్యాలయాలే చిత్రహింసల కేంద్రాలు గావడంతో వాటిని కూల్చేందుకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. వాళ్ల రకరకాల చిత్రహింసల సాధనాలను, తుపాకులను ప్రజలు స్వాధీనపర్చుకున్నారు. ఊరూరా కుఖ్యాతి గాంచిన గూండాలను ప్రజాకోర్టులు శిక్షించాయి. కామ్రేడ్ కిషన్‌జీ ఈ ప్రజా కోర్టులకు వర్గపంథా-ప్రజాపంథాకు అనుగుణంగా సరియైన గైడ్‌లైన్స్‌ను అందించేందుకు కృషి చేశాడు. అప్పటి వరకు ఊళ్లో ఉపాధ్యాయుడు అయినా, గ్రామ సర్పంచ్ అయినా, పంచాయితీ సెక్రటరీ అయినా, పట్వారి, పోలీసు ఎవరైనా వాళ్లంతా సిపిఐ(ఎం) తీర్థం పుచ్చుకొని ప్రజలను వేధించుకుతినే సంస్కృతిని ఒంటపట్టించుకున్నవాళ్లే కావడంతో ప్రజలు వాళ్ల మీద కూడా తిరగబడ్డారు. ప్రజాపోరాటంలో పాల్గొన్న చాలామంది ప్రజా మిలీషియా, పిఎల్‌జిఏలోకి రిక్రూట్ అయ్యారు. వాళ్లు విప్లవ రాజకీయాలతో రివిజనిస్టులపై పోరు సల్పారు. విప్లవ ప్రజా సంఘాలలో, సిద్ధూ-కానూ ప్రజా మిలీషియాలో, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యంలో వందల సంఖ్యలో కార్యకర్తలు తయారయ్యారు. 'విప్లవ రాజకీయాలను ఆధిపత్యంలో వుంచండి' అనే మావోయిస్టు సూక్తితో లాల్‌గఢ్ ఉద్యమం ఎరుపెక్కింది. ఈ కృషి అంతటికీ కామ్రేడ్ కిషన్‌జీ అందించిన నాయకత్వం ప్రముఖమైనది.



చెరువు శిఖం భూముల స్వాధీనం, భూస్వాముల భూముల స్వాధీనం పోరాటాలు ముందుకొచ్చాయి. కరీంనగర్ జిల్లాలోని పల్లె-పల్లె దొరతనానికి బ్రేకులు వేసింది. ఆనాటికి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ఒక్కొక్క పల్లెలో ఒక్కొక్క నరహంతక భూస్వామి రాజ్యమేలేది. లొత్తునూర్ రాజేశ్వరరావు, మద్దునూర్ రాజేశ్వరరావు, ఇటిక్యాల సత్యనారాయణరావు, ఆదిలాబాద్‌లో మందమర్రి మాధవరావు లాంటి వాళ్లతో పల్లె రైతాంగం జీవితాలు తెల్లారేవి. ఒక్కొక్కడు మహా హంతకుడు, పరమ ఫ్యూడల్ దుర్మార్గులు. వాళ్లను పార్టీ నాయకత్వంలో రాడికల్ విద్యార్థి-యువజనులు ఢీకొన్నారు. ఆ సంఘటిత శక్తికి ప్రతినిధులుగా, నాయకులుగా జిల్లాలో నిల్చినవాళ్లలో కామ్రేడ్ కోటేశ్వర్లు ముఖ్యుడు.

ఈ రైతాంగ పోరాటాల ఫలితంగా గ్రామీణ ప్రాంతంలోని ఉత్పత్తి సంబంధాలు విస్ఫోటనం లాంటి గొప్ప కుదుపుకు లోనయ్యాయి. ఈ పోరాటాలకు రాష్ట్రంలోని ప్రజాస్వామికవాదులు, విప్లవ మేధావులు, న్యాయవాదులు, ప్రగతిశీల భావాలు కలిగిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు అండగా నిలిచారు. సామాజిక వైరుధ్యాలను పరిష్కరించుకోవడంలో భాగంలో ప్రధాన వైరుధ్యానికి (భూస్వామ్య విధానానికి) వ్యతిరేకంగా విశాల పీడిత ప్రజానీకం తెలంగాణ పల్లెల్లో ఐక్యం కాసాగింది. ఆనాటి పోరాటాలకు కరీంనగర్-ఆదిలాబాద్ జిల్లాలు ముఖ్య కేంద్రాలయ్యాయి. ఉపాధ్యాయుల, ఉద్యోగుల సంఘాలు తమ న్యాయమైన సమస్యలపై చురుగ్గా కదలసాగాయి. ఉద్యోగులతో లీగల్‌గా ప్రగాఢ సంబంధాలు కలిగి ఉండి కామ్రేడ్ కోటేశ్వర్లు వారి సమస్యలపై పార్టీ అవగాహనతో గైడెన్స్ అందించాడు. జిల్లాలోని సెషన్స్ కోర్టు సహా అన్ని తాలూకా కేంద్రాలలోని మున్సిఫ్ కోర్టులలోని న్యాయవాదులతో ఆయన సంబంధాలు ఏర్పర్చుకొని పార్టీ కార్యకర్తల, రైతుల కేసులను చాలా శ్రద్ధగా పట్టించుకున్నాడు. కామ్రేడ్ కోటేశ్వర్లు బహిరంగ కార్యక్రమాలన్నింటిలో చురుగ్గా పాల్గొంటూ నాయకత్వం వహించేవాడు. అనతి కాలంలోనే ఆయన నాయకత్వంలో జిల్లాలో రెండవ శ్రేణి నాయకులు అమరులు సాయిని ప్రభాకర్, దగ్గు రాజలింగం, బయ్యపు దేవేందర్ రెడ్డి తదితర కామ్రేడ్స్ అనేక మంది ఎదిగి వచ్చారు.

## చరిత్ర గతిని మార్చిన 'జగిత్యాల జైత్రయాత్ర'కు నాయకుడిగా కోటన్న

1978 సెప్టెంబర్ 9, మావో ద్వితీయ వర్ధంతి. జగిత్యాల పట్టణం వేలాది మంది రైతాంగంతో కిటకిటలాడసాగింది. జూనియర్ కళాశాల ఆవరణ జనంతో కిక్కిరిసిపోయింది. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల సరిహద్దు గ్రామాల నుండి 150కి పైగా పల్లెలకు చెందిన రైతాంగం జగిత్యాల సభకు చేరుకున్నారు. వాళ్లంతా భూమి కోసం వచ్చారు. దున్నేవారికే భూమి నినాదం వారిని కదిలించింది. వారు దొరతనాన్ని సవాలు చేశారు. వాళ్లంతా దొరల గడీల అత్యాచారాలను అంతం చేయడానికి నడుం బిగించినవాళ్లు.

వెట్టిచాకిరీతో, తప్పుడు దండుగలతో దినదిన గండంగా రోజు గడిపే రైతాంగం వాళ్లు. వాళ్లకు విప్లవ పార్టీ అండగున్నది. ఆ సభా వేదికపై ఆసీనులైన వాళ్లలో కామ్రేడ్ కోటన్న కూడా ఉన్నాడు. ఆ సభలో ఆయన ఒక ముఖ్య వక్త. వందలాది పల్లెల నుండి తరలివచ్చిన ఆ జనసంద్రం జగిత్యాల జైత్రయాత్రగా చరిత్రలో నిల్చిపోయింది. అమరుడు కామ్రేడ్ మల్లోర్జుల కోటేశ్వర్లు 'మీసాల సారు'గా ఆ జనసంద్రం హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయాడు.

జగిత్యాల జైత్రయాత్ర సృష్టించిన విప్లవ రాజకీయ వాతావరణంతో దాదాపు 60 మందికి పైగా కరుడుగట్టిన భూస్వాములు పల్లెలు విడిచి పట్నాలు పారిపోయారు. వందలాది పల్లెల్లోని భూస్వాములు రైతాంగం ముందు సాగిలపడ్డారు. లొంగిరాని భూస్వాములకు రైతాంగం 'అగ్గి–నీళ్లు' బందన్నారు. గ్రామాలలో భూస్వాములను సాంఘిక బహిష్కరణ చేయడమే 'అగ్గి –నీళ్లు బంద్'గా ప్రసిద్ధి చెందింది. దొర మాటకు ఎదురులేని పల్లెల్లో, దొర మాటే శాసనంగా నడిచిన పల్లెల్లో గోచిగుడ్డ రైతులు, బక్కచిక్కిన బడుగు జీవులు, దొరల కాలిచెప్పు కింద నలిగిన మాల మాదిగ వెట్టి బతుకులు, మరోమాటలో పీడిత వర్గాలకు చెందిన సబ్బండ వర్ణాలు సమైక్యమై దొరలను వెలివేయడమే ఈ పోరాట రూపం. పల్లెల్లో దొరసానులు (భూస్వాముల భార్యలు) సాన్పు సల్లాల్సి వచ్చింది. పసుల కొట్టాల్లోని రొచ్చునంతా ఎత్తిపోసుకోవలసి వచ్చింది. చీపురందుకొని నడుం వంచి కొంపంతా ఊడ్చేసరికి దొరసానులకు చెమటలు పుట్టేవి. దొరల కొట్టాల్లోని పాడి ఆవుల పాలు పిండేవాళ్లు కరువయ్యారు. దొరకు గడ్డం గీసేవాళ్లు, మీసం గొరిగేవాళ్లు, బట్టలుతికేవాళ్లు లేకుండా పోయిండ్రు. దొరల వందల ఎకరాల పంట భూములన్నీ దుక్కులు సాగక బీళ్లుగా మారాయి. ఇది ఆ పోరాట రూప సారాంశం.

యేళ్ల తరబడి పల్లెల్లో కులాల నడుమ, కుటుంబాల నడుమ, కాపురాల నడుమ కుంపటి పెట్టి పంచాయితీల పేరుతో పేదోల్ల గోళ్లూడగొట్టి దోచుకున్న దండుగల్ని వెళ్లగక్కాలంటూ ఊరూరా రైతు–కూలీ సంఘం దొరలను ప్రశ్నించడం దొరతనం సహించలేక పోయింది. తెలంగాణ దొరలు ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డికి తమ గోడు చెప్పుకొని పరిస్థితిని అదుపు చేయాలని డిమాండ్ చేశారు. 'రాజ్యం' రంగప్రవేశం చేసింది. సిరిసిల్ల, జగిత్యాల తాలుకాలను చెన్నారెడ్డి ప్రభుత్వం కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించింది. దొరల గడీల రక్షణ కోసం ప్రత్యేక సాయుధ పోలీసు బలగాలు పల్లెలకు చేరాయి. ఈ క్రమంలోనే జగిత్యాల ప్రాంతంలోని దొరలు రైతాంగ కార్యకర్త పోశెట్టిని హత్య చేశారు. దీంతో రైతాంగం రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాడి తీరాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి.

పెద్దపల్లి తాలుకా రాఘనేడు గ్రామంలో తమ న్యాయమైన డిమాండ్లను ఆమోదించని భూస్వాములను రైతులు అరెస్టు చేసి తీసుకెళ్లారు. ఆ రోజుల్లో ఈ ఘటన (1978) 'రాఘనేడు



అసంభవం అని వాళ్లకు అర్థమైంది. దీనితో కొత్త అణచివేత–నిర్మూలనా పథకాలు రూపొందాయి. అవి తర్వాతి క్రమంలో గ్రీన్‌హంట్ బహుముఖ దాడిగా ముందుకొచ్చాయి.

## నక్సల్బరీ వారసత్వాన్ని ఎత్తిపట్టిన లాల్‌గఢ్ ప్రజా ఉద్యమ నేత

21వ శతాబ్దపు తొలి దశాబ్దాంతంలో 'లాల్‌గఢ్' పేరు దేశ విప్లవ ప్రజల ప్రియమైన సమరనాదంగా ముందు కొచ్చింది. 2008 చివరి నుంచీ 2010 చివరి వరకూ దాదాపు రెండేళ్ల కాలం భారత విప్లవోద్యమ చరిత్రలో లాల్‌గఢ్ అందరి నాలుకలపై ఆడింది. ప్రపంచ దేశాల కార్మికవర్గ ప్రశంసలను అందుకుంది. అది నక్సల్బరీ పోరు వారసత్వం. నాలుగు దశాబ్దాల తర్వాత నక్సల్బరీ వారసురాలిగా 'లాల్‌గఢ్' ఖ్యాతినార్జించింది.

లాల్‌గఢ్ ప్రజలు తమ భూములను కాపాడుకోవడం కోసం రాజ్యంతో తలపడినారు. భూమి పోరులో దృఢంగా నిల్చిన ప్రజలపై రాజ్య ఫాసిస్టు పోలీసులు విరుచుకపడ్డారు. హత్యలూ, అత్యాచారాలు పోలీసుల దినచర్యలుగా మారిపోయాయి. దీనికి వ్యతిరేకంగా అక్కడి ప్రజలు ప్రధానంగా సంథాల్ ఆదివాసీ ప్రజానీకం 'పోలీసు అత్యాచారాల వ్యతిరేక ప్రజా కమిటీ'ని ఏర్పర్చుకున్నారు. ఆ కమిటీ నాయకత్వంలో వందలు, వేలుగా జనం సంఘటితం అయ్యారు. తమ ఆడపడుచులపై, పసి పిల్లలపై హింసా దౌర్జన్యాలకు పాల్పడ్డందుకు పోలీసు అధికారి క్షమాపణలు చెప్పాలని వాళ్లు గట్టిగా డిమాండ్ చేశారు. కానీ రాజ్యానికి అంత నిజాయితీ ఎక్కడిది! దాని కాపలా కుక్కలైన పోలీసులకు ప్రజల పట్ల జవాబుదారితనం ఎక్కడుంది! వాళ్లు ప్రజలను హత్య చేస్తారు. మహిళలపై చెప్పనలవికాని అత్యాచారాలకు పాల్పడతారు. ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తారు. భూస్వామ్య, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్ల ప్రయోజనాలను నెరవేర్చడమే వారి ఏకైక లక్ష్యం. అలాంటి పోలీసులకూ, వాళ్ల రాజ్యానికీ ప్రజలు ఎదురు తిరిగారు. తమ గ్రామాల్లోకి వాళ్లు రాకుండా దారులు మూసేశారు. చిన్నా, పెద్దా, యువతీ యువకులు గునపాలతో రోడ్లన్నీ తవ్విపోశారు. చెట్లు నరికి రోడ్లపై పడేశారు. ఈ పోరాటం అక్కడితో ఆగలేదు. రాజ్యం, పోలీసులు జరిపిన ప్రతి దురాగతానికి వ్యతిరేకంగా వాళ్లు మరింత సంఘటితంగా రంగంలోకి దిగి తగిన రీతిలో జవాబు ఇచ్చారు.

ప్రజల సంఘటిత శక్తి ముందు దోపిడీ రాజ్యవ్యవస్థ ఆ ప్రాంతంలో కొద్ది మాసాలు పూర్తిగా స్తంభించి పోయింది. అది జంగల్‌మహల్ ప్రాంతం. మేదినీపూర్, పురూలియా, బంకూరా జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతం అది. ఆ ప్రాంతంలోని వందలాది గ్రామాలు యుద్ధక్షేత్రాలుగా మారిపోయాయి. అక్కడి జనం ఆ యుద్ధంలో సైనికులయ్యారు. ఆ గ్రామాల, ప్రజల రక్షణ ప్రజా మిలీషియా చేపట్టింది. వేలసంఖ్యలో ప్రజామిలీషియా సాయుధమయ్యారు. చరిత్ర వారసులుగా సిద్ధూ–కానూ ప్రజామిలీషియాగా (స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్

సాయుధ గూండాలతో, పోలీసు, సిఆర్‌పి బలగాలతో వాళ్లు బాహాబాహీ తలపడ్డారు. నందిగ్రామ్ రణరంగంగా మారింది. చివరకు, బుద్ధదేవ్ నాయకత్వంలోని వామపక్ష కూటమి ప్రభుత్వం నందిగ్రామ్ ప్రజాపోరాటం ముందు తలవంచక తప్పలేదు. నందిగ్రామ్ నుంచి కెమికల్ హబ్ తోక ముడిచింది. సింగూర్ నుంచి టాటా నానో గుజరాత్‌కు పరుగుతీసింది. ప్రజలు విజయం సాధించారు. ఆ విజయాల వెనుక కార్మికవర్గ అగ్రగామి దళం కృషి వుంది. దానికి కామ్రేడ్ కిషన్‌జీ నేతృత్వం వుంది.

నందిగ్రామ్ ప్రజా విజయ వార్షికోత్సవాల నాటికి తనదైన ప్రత్యేకతలతో లాల్‌గఢ్ తిరుగుబాటు ముందుకొచ్చింది. లాల్‌గఢ్‌లో జిందల్ తన పెట్టుబడులతో దిగాడు. బుద్ధదేవ్ భట్టాచార్య, రాంవిలాస్ పాశ్వాన్‌లు ఎర్ర తివాచీ పరిచి జిందల్‌కు స్వాగతం చెప్పారు. జంగల్ మహల్ ప్రజల ఆస్తులను ప్రత్యేకించి ఖనిజ సంపదను జిందల్ కొల్లగొట్టుకపోవడానికి వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజ్యాంగ యంత్రాన్ని పూర్తిగా రంగంలోకి దింపాయి. కానీ, జంగల్ మహల్ ఎదురు తిరిగింది. విదేశీ, దళారీ నిరంకుశ పెట్టుబడులకు దారులు లేవంది. ప్రజా విన్నపాన్ని పెడచెవిన పెట్టిన జిందల్, బుద్ధదేవ్, రాంవిలాస్‌ల వాహనాల కాన్వాయి ప్రజా విముక్తి గెరిల్లా సైనికుల మందుపాతర విస్ఫోటనను చవి చూడాల్సి వచ్చింది. ఆ తర్వాత పోలీసు బలగాలు ప్రజలపై విరుచుపడడంతో దానికి వ్యతిరేకంగా ప్రజాగ్రహం వెల్లువెత్తి ఒక గొప్ప తిరుగుబాటు ప్రారంభమైంది. నవంబర్ 13 లాల్‌గఢ్ పోరాట దినంగా చరిత్ర కెక్కింది.

లాల్‌గఢ్ ప్రజా పోరాటం విస్ఫోటనమయ్యే నాటికి దేశ, ప్రపంచ ఆర్థిక రంగంలో మహా విస్ఫోటనలు సంభవించాయి. అమెరికాలో సరికొత్త సంక్షోభం, చెల్లింపు కాని గృహ రుణాల గాలిబుడగ పేలిపోయింది. ఇది తీవ్రమైన ద్రవ్య సంక్షోభానికి దారితీసింది. అమెరికా సంక్షోభం అక్కడికే ఎలా పరిమితం అవుతుంది? అది సామ్రాజ్యవాదం. యావత్తు ప్రపంచం మీదా తన ఆధిపత్యం కోసం అది ఎడతెగని యుద్ధాలు చేస్తుంది. దేశాలను కబళిస్తుంది. వినాశనాన్ని సృష్టిస్తుంది. సామ్రాజ్యవాదం ఎగబడని స్థలం అంటూ భూమండలం అంతా వెతికినా దొరకనట్టే అమెరికాలో బద్దలైన ద్రవ్య సంక్షోభ తాకిడికి గురవ్వని దేశమంటూ లేకుండా పోయింది. యూరప్‌లోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. మన దేశం సహా అనేక 'వర్ధమాన' దేశాల ఆర్థిక వ్యవస్థలు సామ్రాజ్యవాద సంక్షోభ సుడిగుండంలో విలవిలలాడసాగాయి. సంక్షోభ సుడిగుండం నుంచి బయటపడడానికి వాళ్లకు ఎన్ని బేలవుట్లూ, ఎక్కడి సంపదలూ సరిపోవడం లేదు. వాళ్లకు సరికొత్త వనరులు కావాలి. ఆ అన్వేషణలో భాగంగానే వాళ్లకు సూర్జాగఢ్ నుంచీ లాల్‌గఢ్ వరకు నిక్షిప్తమై ఉన్న భూగర్భ వనరుల వెలికితీత తక్షణ ఎజెండాగా మారింది. కానీ ఆ ప్రాంతంలో మావోయిస్టుల అడ్డు తొలగించుకోకుండా వాళ్లు తమ ఇష్టం వచ్చినట్లుగా సంపదలను తరలించుకపోవడం



కిడ్నాప్'గా జిల్లాలో పెద్ద సంచలనాన్ని సృష్టించింది. భూస్వాముల గుండెల్లో గుబులు పుట్టించింది. ఈ ఘటనకు కామ్రేడ్ కోటేశ్వర్లు నాయకత్వం వహించాడు. విప్లవోద్యమంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల భాగస్వామ్యంతో సమయస్ఫూర్తితో నూతన పోరాట రూపాలను ఆయన ముందుకు తీసుకొచ్చేవాడు. ప్రజా ఉద్యమాల నుంచే పోరాట రూపాలు పుడుతాయనే లెనిన్ సూత్రాన్ని ఆయన అనేకసార్లు నిరూపించాడు. జిల్లాను ఖాకీ వలయంగా మార్చి తుపాకుల సన్నీలను పల్లె పల్లెపై ఎక్కుపెడుతున్న పరిస్థితులలో తిరిగి కామ్రేడ్ కోటేశ్వర్లు రహస్య జీవితానికి వెళ్లాడు. కానీ కొద్ది రోజుల్లోనే అదే తాలుకాలోని రచ్చపల్లి గ్రామం వద్ద అరెస్టు అయ్యాడు. కొద్ది రోజుల్లోనే బెయిల్‌పై విడుదలై వచ్చి తిరిగి రహస్య జీవితానికి వెళ్లాడు. చుట్టుముట్టిన పోలీసు వలయం నుండి చాకచక్యంగా తప్పించుకున్న ఘటనలు ఆయన విప్లవ జీవితంలో అనేకం ఉన్నాయి.

అప్పటికే జిల్లాలోని అనేక పల్లెల్లో నిరుద్యోగ యువత, రైతాంగం సంఘటితపడింది. తెలంగాణ పోరాట కాలం నాటి గుతపల సంఘాల తరహాలో గ్రామ రక్షక దళాలు వందల గ్రామాల్లో వెలిశాయి. పెద్దపల్లి తాలూకాలోని పాల్తెం, దుంగతుర్తి, కుక్కలగూడూర్, రాఘనేడు, బయ్యారం, రామయ్యపల్లె, తక్కెలపెల్లి గ్రామాలలో, అలాగే మంథని, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, హుజురాబాద్, హుస్నాబాద్ తాలూకాల్లోని పదుల గ్రామాల్లో గ్రామ రక్షక దళాలు నిర్మాణమయ్యాయి. పల్లెల్లో గడీలు పాడుబడిపోయి దొరల హుకుం చెల్లకుండా పోయింది. పోరు పాటలతో, రైతు–కూలీల ఎర్రజెండాలతో పల్లె పల్లెనా అరుణకాంతులీనసాగాయి.

## ఆంధ్రప్రదేశ్ ఉద్యమ సారథ్యం చేపట్టిన కామ్రేడ్ కోటేశ్వర్లు

కరీంనగర్ జిల్లాలో రైతాంగ ఉద్యమం సంఘటితం కాసాగింది. పల్లెల్లో విరుచుకపడిన ఖాకీల హింసా దౌర్జన్యాలను తట్టుకోవడం, ప్రతిఘటించడం రైతాంగానికి క్రమంగా అలవాటైంది. పోలీసులు అరెస్టు చేసిన విప్లవ రైతాంగంతో జిల్లా జైలు ఎప్పుడూ కిక్కిరిసి ఉండేది. పోలీసులు ఆరోపించిన తప్పుడు కేసులతో కోర్టుల పాలైన రైతాంగంతో సెషన్స్ కోర్టు, తాలుకా మున్సిఫ్ కోర్టులన్నీ రద్దీగా ఉండేవి. 1977లో నూతన ఎత్తుగడలతో ప్రజలలో పార్టీ పనిని ప్రారంభించగానే కరీంనగర్, ఆదిలాబాద్ రెండు జిల్లాలను కలిపి ఏర్పర్చిన వుమ్మడి జిల్లా పార్టీ కమిటీకి కామ్రేడ్ కోటన్నను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. 1979 నాటికి విస్తృతిలోనూ, తీవ్రతలోనూ సంఘటితపడిన ఉద్యమానికి నాయకత్వం వహించేందుకు రెండు జిల్లాలకు వేర్వేరుగా పార్టీ జిల్లా కమిటీలు ఏర్పడగా కరీంనగర్ జిల్లా పార్టీ కమిటీకి కామ్రేడ్ కోటన్న కార్యదర్శిగా కొనసాగాడు. ఆదిలాబాద్ జిల్లా కమిటీకి అమరుడు కామ్రేడ్ శ్యాం (నల్లా ఆదిరెడ్డి) కార్యదర్శి అయ్యాడు. ఆ వెంటనే 1980 సెప్టెంబర్‌లో జరిగిన మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ 12వ మహాసభకు ప్రతినిధిగా హాజరైన కామ్రేడ్

కోటేశ్వర్లు రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత 2-3 నెలలకు రాష్ట్రకమిటీ ఆయనను కార్యదర్శిగా ఎన్నుకుంది. అప్పటికి ఆయన వయస్సు కేవలం 26 యేళ్లు మాత్రమే. అప్పటి నుండి కామ్రేడ్ ప్రహ్లాద్ పేరుతో ఆయన ఆంధ్రప్రదేశ్ విప్లవోద్యమానికి సారథ్యం వహించాడు.

పార్టీ 12వ రాష్ట్ర మహాసభ తీసుకున్న అతి ముఖ్యమైన నిర్ణయాలలో కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల రైతాంగ పోరాటాన్ని గెరిల్లాజోన్ స్థాయికి అభివృద్ధి చేయడం, విముక్తి ప్రాంత లక్ష్యంతో ప్రజా విముక్తి సైన్య నిర్మాణానికి బీజరూపాలైన దళాలను నిర్మించడానికి పార్టీలోని మూడవ వంతు కేడర్లను దండకారణ్యానికి పంపడం, ఉత్తర తెలంగాణలోని మిగతా జిల్లాలైన ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలతో పాటు, పలు ప్రాంతాలకు విస్తరించడం ప్రధానమైనవి. వీటి అమలుకై యావత్ పార్టీ యుద్ధ ప్రాతిపదికపై నడుం బిగించింది. 1980 జూన్-జూలై నాటికే 35 మంది యువ విప్లవకారులను ఎంపిక చేసి రాష్ట్రకమిటీ దండకారణ్యానికి పంపింది. రైతాంగ విప్లవ దళాల ఏర్పాటుతో ప్రజాసైన్యం నిర్మాణంలో పార్టీ తొలి అడుగులు వేసింది. దీనికి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల సాయుధ రైతాంగ ఉద్యమాలు దన్నుగా నిలవగా, రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ ప్రహ్లాద్ ఇందులో ప్రముఖ పాత్ర పోషించాడు.

### ఫాసిస్టు రాజ్యహింసను ఎదిరిస్తూ విప్లవోద్యమాన్ని పెంపొందించడంలో కోటన్న కృషి

ఒకవైపు సమరశీల రైతాంగ ఉద్యమం, పెద్దయెత్తున విద్యార్థి ఉద్యమం, మరోవైపు ముందుకు వస్తున్న కార్మికవర్గ పోరాటాలు, అలాగే పెంపొందుతున్న ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలు, నూతనంగా విస్తరించిన అడవి ఉద్యమం విరుచుకపడుతున్న రాజ్యహింసను ఎదుర్కొంటూనే అభివృద్ధి కాసాగాయి. అడవికి విస్తరించిన దళాలపై పొరుగు రాష్ట్రాల పోలీసులు తీవ్రం చేసిన దాడులలో కామ్రేడ్ పెద్ది శంకర్ 1980 నవంబర్ 2న అసువులు బాసి అమరవీరుడయ్యాడు.

పెంపొందుతున్న విప్లవోద్యమాన్ని అడ్డుకోవడానికి రాజ్యం బరితెగించి సామూహిక హత్యాకాండలకు దిగింది. అందులో భాగంగానే ఇంద్రవెల్లి మారణకాండ జరిగింది. ఆదిలాబాద్ జిల్లా రైతు-కూలీ సంఘం మహాసభ సందర్భంగా బహిరంగసభ జరుపుకోవడానికి కొమురం భీం పోరాట వారసత్వం కలిగిన ఆదివాసీలు 1980 ఏప్రిల్ 20 నాడు ఇంద్రవెల్లిలో జమయ్యారు. వేలాది ప్రజలు సమరోత్సాహంతో ఊరూరి నుంచి తమ సంప్రదాయక తుడుంలు, చురకత్తులు, విల్లంబులు పట్టుకొని తరలిరావడం చూసి భీతిల్లిన ఖాకీ పోలీసులు ఆ భారీ ప్రజా సమూహం మీద విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ హత్యాకాండలో 13 మంది ఆదివాసీ ప్రజానీకం నేలకొరగగా, 60 మంది గాయపడ్డారు. ఈ ఘటన ఆదిలాబాద్‌లో



నానో కార్ల పరిశ్రమను, నందిగ్రామ్‌లో విదేశీ పెట్టుబడితో ఇండోనేషియా సలేం గ్రూపు నిర్మించపూనుకున్న కెమికల్ హబ్‌ను ప్రజలు వ్యతిరేకించారు. 'ప్రాణాలైనా అర్పిస్తాం కానీ పంట భూములను వదులుకోం' అన్నది ప్రజల రణ నినాదంగా మారింది. ఈ నినాదాన్ని సొంతం చేసుకొని మన పార్టీ సింగూర్, నందిగ్రాం పోరాట రైతాంగానికి అండగా నిల్చింది. కామ్రేడ్ కిషన్‌జీ తన అపార అనుభవంతో ఈ వుద్యమాలకు నాయకత్వం వహించేలా పశ్చిమబెంగాల్ రాష్ట్రకమిటీకి మార్గదర్శకత్వం వహించాడు. ఐక్యసంఘటనలో భాగంగా ఏర్పడిన రైతాంగ భూముల దురాక్రమణ వ్యతిరేక పోరాట కమిటీ (బియుపిసి)లో చేరిన ప్రజా సంఘాలను క్రియాశీలంగా గైడ్ చేస్తూ రైతాంగాన్ని తమ భూముల కోసం సమరశీల పోరాటాల్లోకి దించడంలో పార్టీ విజయవంతమైంది. నందిగ్రామ్ మహిళలు తమ భూముల కోసం 'మాతంగి మహిళా సంఘం'లో సంఘటితమయ్యారు. ప్రజలు, ప్రధానంగా యువత సాయుధ ప్రతిఘటనకు సిద్ధమై సోషల్ ఫాసిస్టు గూండాలను ఎదుర్కోవడంలో ముందు నిలిచారు.

దళారీ నిరంకుశ పెట్టుబడిదార్లకు, వాళ్లకు అండగా నిల్చిన సామ్రాజ్యవాదులకు ఊడిగం చేయడానికి అంకితమైన 'మార్క్సిస్టులు' లక్షల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడి కోసం నందిగ్రామ్‌ను వల్లకాడుగా మార్చ పూనుకున్నారు. అక్కడ వాళ్లు చేయని ఘోరం అంటూ లేదు. సీపీఎం గూండాలు సిగ్గూ-శరమూ లేకుండా ఎర్రజండా పట్టుకొని బరితెగించి ప్రజలపై హత్యాకాండకు పాల్పడ్డారు. మహిళలపై జరిపిన అత్యాచారాలు వర్ణనాతీతం. తమ పంట భూముల కోసం పోరాటంలో అగ్రభాగాన నిల్చిన అనేక మంది యువతీ, యువకులను ముక్కలు ముక్కలుగా నరికి కాల్వలలో పడవేశారు. అనేక మంది శవాలను మాయం చేశారు. 2007 నవంబర్ నాటికి పెనుమంటలై మండుతున్న నందిగ్రామ్ ప్రజా పోరాట జ్వాలలను చల్లార్చడానికి రాష్ట్రవ్యాప్తంగా తమ గూండా వాహినిని వేలసంఖ్యలో సమీకరించి నరసంహారానికి పూనుకున్నారు. తమ ఆయుధాలకు తోడుగా పోలీసు, సిఆర్‌పి బలగాల ఆధునిక రైఫిళ్లను గూండాలు చేబూని పోరాడే ప్రజా సమూహాలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. అయినా జనం లొంగిపోలేదు. నందిగ్రామ్ పోరాటానికి మద్దతుగా విద్యార్థులు, మేధావులు, కార్మికులు, ప్రజాస్వామికవాదులు ముందుకు వచ్చారు. దేశ రాజధాని ఢిల్లీ సహా అనేక ప్రాంతాల ప్రజాహిత శక్తులు నందిగ్రామ్‌కు తరలివచ్చి తమ సంఘీభావాన్ని అందచేసి వారి వెంట నిలిచాయి. సెజ్ వ్యతిరేక పోరాటంలో భాగంగా సింగూర్, నందిగ్రామ్‌లలో ప్రజలు పలు నూతన పోరాట రూపాలను ఆవిష్కరించారు. ప్రజల సాధారణ నిరసన పోరాట రూపమైన 'అరంధన్' (ప్రజల సామూహిక ఉపవాసం) మొదలుకొని సాయుధ ప్రతిఘటన వరకు వారు చేపట్టారు. నందిగ్రామ్‌లో ప్రజా మిలీషియాను సాయుధం చేయడానికి ప్రజలు నాటు తుపాకుల కార్ఖానాను యుద్ధ ప్రాతిపదికన ఏర్పర్చుకున్నారు. సిపిఐ(ఎం)

ఢిల్లీ, హర్యానా, పంజాబ్, యుపి తదితర రాష్ట్రాలలో ఉద్యమాభివృద్ధికై కృషి చేశాడు. 1998లో పార్టీ యూనిటీతో విలీనం పూర్తయిన తర్వాత ఆయన బీహార్-ఝార్ఖండ్ రాష్ట్రాలలో కూడా విప్లవోద్యమాభివృద్ధికి కేంద్రీకరించాడు. అక్కడ పార్టీ యూనిటీ నాయకత్వంలో గతం నుండి సాగుతున్న సాయుధ రైతాంగ విప్లవోద్యమాన్ని లోతుగా అధ్యయనం చేస్తూ దానిని మరింత వున్నత స్థాయికి ఎదిగించడం కోసం కృషి చేశాడు. అక్కడి రాష్ట్రకమిటీ సమావేశాలకు హాజరవుతూ, వుద్యమ ప్రాంతాల్ని పర్యటిస్తూ వర్గపోరాటాన్ని తీవ్రతరం చేస్తూ గెరిల్లా యుద్ధాన్ని పెంపొందించడంలో తగిన గైడెన్స్ అందించాడు. పార్టీ సభ్యులను వృత్తివిప్లవకారులుగా తీర్చిదిద్దడంలో, ప్రజల్ని, వుద్యమాన్ని నిరంతరం అంటిపెట్టుకుని వుండేలా వాళ్లను మల్చడంలో ఆయన ప్రత్యేకంగా కృషి చేశాడు. 2004లో ఎంసీసీఐ, పీపుల్స్‌వార్ పార్టీల విలీనం తర్వాత కామ్రేడ్ కిషన్‌జీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, కొత్తగా ఏర్పడిన తూర్పు రీజనల్ బ్యూరోలో సభ్యుడిగా ప్రధానంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కేంద్రీకరించి పని చేశాడు.

పై బాధ్యతల్ని నిర్వహిస్తూనే ఆయన కొంత కాలం పాటు సికంపోసా (దక్షిణాసియా మావోయిస్టు పార్టీల, సంస్థల సమన్వయ సమితి)లో బాధ్యుడిగా కొనసాగాడు. అఖిల భారత స్థాయిలో సామ్రాజ్యవాద వ్యతిరేక వేదికల నిర్మాణానికి ఆయన మార్గదర్శకత్వం అందించాడు. ఈశాన్య ప్రాంతంలోని వివిధ జాతి విముక్తి పోరాట సంస్థలతో సత్సంబంధాల్ని నెరపుతూ వాటితో జరిగిన ద్వైపాక్షిక సమావేశాల్లో పార్టీ ప్రతినిధిగా పాల్గొన్నాడు. వివిధ విప్లవ, ప్రజాస్వామిక సంస్థలకు మార్గదర్శకత్వం అందిస్తూ దేశవ్యాప్తంగా బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక ఐక్య సంఘటన నిర్మాణానికి పునాదులు వేశాడు.

రెండు పార్టీల విలీనానంతరం దేశంలో చాలా అనుకూలమైన విప్లవ వాతావరణం ఏర్పడింది. రెండు ప్రజా సైన్యాలు కలిసి ప్రజా విముక్తి గెరిల్లా సైన్యంగా ఏర్పడడం పీడిత ప్రజల ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఈ కలయికతో పెరిగిన శక్తిని చూసి దోపిడీ పాలకవర్గాలు కలవరపడ్డాయి. 'దేశ ఆంతరంగిక భద్రతకు వామపక్ష ఉగ్రవాదం అతిపెద్ద ప్రమాదం' అని ప్రకటించి పెద్ద ఎత్తున దుష్ప్రచారం మొదలు పెట్టాయి. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలను తలకెత్తుకొన్న దోపిడీ భారత పాలకవర్గాలు దేశంలో అనేక ప్రజావ్యతిరేక విధానాలను ముందుకు తెచ్చాయి. వీటిలో సెజ్ (ప్రత్యేక ఆర్థిక మండలి)లు ఒకటి.

సెజ్‌లు అన్ని రాష్ట్రాల్లో ప్రజల పాలిట శాపంగా మారాయి. రైతుల పంట భూములను అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సెజ్‌ల పరం చేయసాగాయి. దేశ ఆర్థిక ప్రగతిలో సెజ్‌ల ప్రాముఖ్యతను దోపిడీ పాలకవర్గాలు ఆకాశానికెత్తగా పీడిత ప్రజానీకం మాత్రం అవి తమ వినాశనానికి వేస్తున్న దారులుగానే గుర్తించి వాటికి వ్యతిరేకంగా సింగూర్, నందిగ్రామ్ వంటి చోట్ల సమరశీల పోరాటాలకు దిగింది. పశ్చిమ బెంగాల్‌లోని సింగూరులో టాటా నిర్మించ తలపెట్టిన



మరో జలియన్‌వాలాబాగ్‌గా కుఖ్యాతి గాంచింది. ఆ మారణకాండపై న్యాయ విచారణ కోసం, ఆ కాల్పుల్లో గాయపడినవారి వైద్యం కోసం ప్రజాస్వామికవాదులను, వైద్యులను కదిలించడంలో కామ్రేడ్ కోటేశ్వర్లు చూపిన శ్రద్ధ, అంకితభావం విప్లవకారులకు సదా అనుసరణీయం.

ఇంద్రవెల్లికి దారులు మూసెయ్యాలనుకుంది రాజ్యం. కానీ అడవికి దారులు తెరచుకున్నాయన్నది తర్వాతి వాస్తవం. మండుతున్న మైదానాలు పచ్చని అడవులను ఆవహించాయి. అడవులకూ, మైదానాలకూ కార్మికవాడలు వంత పాడాయి. ఇంద్రవెల్లి మారణకాండ బొగ్గు గనుల్లో అగ్గి పుట్టించింది.

## సింగరేణి కార్మికోద్యమ అభివృద్ధిలో క్రియాశీల భూమిక

1981లో దాదాపు రెండు మాసాలు సింగరేణి బొగ్గుగని కార్మికుల చారిత్రాత్మక సమ్మె జరిగింది. 5వ వేజ్ బోర్డు అమలుతో పాటు పలు న్యాయమైన సమస్యలపై ఆ నిరవధిక సమ్మె జరిగింది. సమ్మె ఫలితంగా రాష్ట్రంలో తలెత్తిన బొగ్గు కొరతతో విద్యుదుత్పత్తి ఘోరంగా పడిపోయింది. అనేక పరిశ్రమల ఉత్పత్తులు నిలిచిపోయాయి. రైళ్లు స్తంభించిపోయాయి. సమరశీల సమ్మె దెబ్బకు దిమ్మదిరిగి ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి అంజయ్య అనివార్యంగా తలవంచాల్సి వచ్చింది. అయితే తాను చట్టబద్ధ కార్మిక సంఘాలతోనే చర్చిస్తానని భీష్మించుకోవడంతో పార్టీ ఆనాడు చొరవతో ఒక వినూత్న నిర్ణయం తీసుకొని కార్మిక రంగంలో ఒక కొత్త ట్రేడ్ యూనియన్ నిర్మాణానికి పూనుకుంది. అప్పటి వరకు పాత ట్రేడ్ యూనియన్లలోనే (ప్రధానంగా ఆనాటికి రివిజనిస్టు ట్రేడ్ యూనియన్లలోనే) పనిచేసి తమ శక్తులను సంఘటితం చేసుకోవాలనే అవగాహనతోనే పార్టీ వుండింది. కానీ బొగ్గు గని కార్మికుల దీర్ఘకాల సమ్మె 'సింగరేణి కార్మిక సమాఖ్య' (సి.కా.స.) పేరుతో కార్మికరంగంలో ఒక కొత్త ట్రేడ్ యూనియన్‌ను నిలిపింది. పార్టీ ఆనాడు తీసుకున్న ఆ చారిత్రాత్మక నిర్ణయం వెనుక సింగరేణి వుద్యమానికి తొలి నుండి నాయకత్వం వహించిన అమరుడు కామ్రేడ్ శ్యాంతో పాటు కామ్రేడ్ ప్రహ్లాద్, తదితర కామ్రేడ్స్ ప్రదర్శించిన సమయస్ఫూర్తి, సృజనశీలత, ప్రతిభ కొనియాడదగినవి. దాదాపు రెండు దశాబ్దాల పాటు సమర శంఖారావం ఊది బొగ్గు గని కార్మికుల న్యాయమైన సమస్యలపై చేపట్టే అన్ని సమ్మె పోరాటాలలో అగ్రభాగాన నిలిచిన సి.కా.స. కార్మికుల సంఘటిత శక్తికి మారు పేరైంది. సికాస ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మరెన్నో కార్మిక సంఘాల నిర్మాణానికి దారులు వేసింది. కామ్రేడ్ కోటన్న అంతిమ యాత్ర సందర్భంగా బెల్లంపల్లి కన్నాల బస్తీ, బూడిద గడ్డల నుంచి మందమర్రి, రామక్రిష్ణాపురం, గోదావరి ఖని, కమాన్‌పూర్, బేగంపేట, ముత్తారంల మీదుగా ఇల్లెందు వరకు గల యావత్ సింగరేణి కార్మికులు తమ ప్రియతమ కార్మికవర్గ నాయకుడికి పిడికిలెత్తి విప్లవ జోహార్లర్పిస్తూ ఆయన ఆశయాల సాధనకై

పునరంకితమవుతామని ప్రతిన బూనడం వారి విప్లవానుబంధాన్ని చాటుతుంది.

పార్టీని పునఃసంఘటితం చేయడానికి 1970లలో తీవ్రంగా కృషి చేసిన ముఖ్యమైన నాయకుడు కొండపల్లి సీతారామయ్య (కె.ఎస్.) 1982లో అరెస్టయ్యాడు. ఆయనను జైలు నుంచీ విడిపించుకురావడానికి రాష్ట్రకమిటీ ఒక చర్యకు పథకం రూపొందించింది. దాని ప్రకారం మన కామ్రేడ్స్ 1984 జనవరిలో పోలీసుల కాపలా వలయాన్ని ఛేదించి, ఒక కానిస్టేబుల్‌ను కాల్చి చంపి కె.ఎస్.ను ఆసుపత్రి నుంచి తప్పించి ఎంతో చాకచక్యంతో, నేర్పుతో విప్లవ శ్రేణుల మధ్యకు చేర్చారు. ఆనాడది 'గ్రేట్ ఎస్కేప్'గా విప్లవ శిబిరాన్ని ఎంతగానో వుత్సాహపర్చింది. ఆ సాహసోపేతమైన గెరిల్లా చర్యకు పథక రచన చేసిన వాళ్లలో కామ్రేడ్ ప్రహ్లాద్ ముఖ్యుడు.

పార్టీ నాయకత్వంలో పెంపొందుతున్న విప్లవోద్యమం శత్రువుకు రోజు రోజుకు కునుకు పట్టకుండా చేయసాగింది. 1981 చివరి నాటికి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాంతంలో బూటకపు ఎన్‌కౌంటర్ల పర్వాన్ని ప్రారంభించి అన్ని ప్రాంతాలకు విస్తరింపజేశారు. బయ్యపు దేవేందర్ రెడ్డి, హరిభూషణ్, పల్లె కనకన్న, ఖైరీ గంగారాం, రామకృష్ణ, నాగేశ్వరరావు, సాయిని ప్రభాకర్ మొదలైన మెరికల్లాంటి పార్టీ కేడర్లు శత్రు తూటాలకు బలయ్యారు. బూటకపు ఎన్‌కౌంటర్లలో అవార్డులు, రివార్డులు అందుకుంటున్న, క్రౌర్యం నిండిన ఖాకీ అధికారులు రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో కామ్రేడ్ ప్రహ్లాద్ ఆనుపానులను పసిగట్టి ఆయనను పట్టుకోబోగా తన పిస్తోలుతో వాళ్లను ప్రతిఘటించి వాళ్ల కళ్లల్లో దుమ్ముకొట్టి నగర జనారణ్యంలో సునాయాసంగా కలిసిపోయాడు. బూటకపు ఎన్‌కౌంటర్లను తీవ్రం చేసి విప్లవోద్యమంపై కత్తిగట్టి కాలుదువ్వుతున్న కరడుగట్టిన పోలీసు అధికారులను కఠినంగా శిక్షించి బుద్ధి చెప్పాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. వర్గపోరాటం తీవ్రతరమవుతున్న క్రమంలో ప్రజాయుద్ధ రాజకీయాలతో సుశిక్షితులవుతున్న రైతాంగ, విద్యార్థి గెరిల్లాలు యాదగిరి రెడ్డి (ఖాజీపేట ఎస్ఐ), బుచ్చిరెడ్డి (పెద్దపల్లి డిఎస్‌పి), కోమల్ రెడ్డి (హెడ్ కానిస్టేబుల్), లక్ష్మణ్‌రావు (కాగజ్‌నగర్ ఎస్.ఐ.) లాంటి క్రూరమైన పోలీసు అధికారులను తమ నాటు ఆయుధాలతోనే మట్టికరిపించారు. దీంతో బెంబేలెత్తిన శత్రువు పిరికితనంతో పౌరహక్కుల నాయకుల హత్యలకు పాల్పడ్డాడు. వరంగల్‌లో డాక్టర్ రామనాథంను, కరీంనగర్‌లో జాపా లక్ష్మారెడ్డిని హత్య చేశారు. జగిత్యాలలో న్యాయవాది గోపి రాజన్నను మతోన్మాదులు హత్య చేశారు. ఈ హత్యలతో రాజ్యం తన ఫాసిస్టు స్వభావాన్ని బయటపెట్టుకుంది. దాని ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అన్నీ నేతిబీరకాయలోని నెయ్యి చందమేనని మరోసారి లోకానికి వెల్లడయ్యాయి.

రాజ్యం కొనసాగించిన హత్యాకాండ విప్లవోద్యమ విస్తరణను, సంఘటితీకరణను ఆపలేకపోయింది. 1985లో 'అఖిల భారత విప్లవ విద్యార్థి సమాఖ్య' ఏర్పడింది. అనేక



కార్యాచరణకు విలువైన మార్గదర్శకాలుగా నిలిచాయి. అప్పటికి దక్షిణాసియా దేశాల్లోని మావోయిస్టు పార్టీల, సంస్థల సమన్వయ కమిటీ (సికంపోసా) ఏర్పడి ఉండడం విశేషం. రిమ్‌తో (రివల్యూషనరీ ఇంటర్నేషనలిస్టు మూవ్‌మెంట్) సత్సంబంధాలు కొనసాగుతున్న నేపథ్యంలో 2001 కాంగ్రెస్ జరిగింది. ఎంసిసితో కొనసాగుతున్న ఘర్షణలను నిలిపివేయాలని ఆ కాంగ్రెస్ బలంగా అభిప్రాయపడింది. ఆ కాంగ్రెస్‌లో కేంద్రకమిటీ సభ్యుడిగా తిరిగి ఎన్నికైన కామ్రేడ్ కిషన్‌జీని సిసి పొలిట్‌బ్యూరోలోకి తీసుకుంది. ఆ కాంగ్రెస్ తర్వాత తొలిసారిగా ఏర్పర్చిన రీజనల్ బ్యూరోలలో ఉత్తర బ్యూరో (పశ్చిమ బెంగాల్, బీహార్, ఝార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, ఢిల్లీ, పంజాబ్, హర్యానా మొదలైన తూర్పు, ఉత్తర భారతదేశ రాష్ట్రాలు) కార్యదర్శి బాధ్యతలు సిసి ఆయనకు అప్పగించింది.

కామ్రేడ్ కిషన్‌జీ మునుపటి పీపుల్స్‌వార్, మునుపటి ఎంసిసిఐల మధ్య ఐక్యతకు శక్తివంచన లేకుండా కృషి చేశాడు. 2001 కాంగ్రెస్ నాటికే మునుపటి ఎంసిసిఐ ఏకపక్షంగా ప్రకటించిన కాల్పుల విరమణ, కాంగ్రెస్ తర్వాత మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ కాల్పుల విరమణ ప్రకటించడంతో ఉద్రిక్తతలు సడలిపోయి ఘర్షణలు నిలిచిపోయాయి. ఈ వాతావరణం రెండు పార్టీల మధ్య చర్చల ప్రక్రియ పునఃప్రారంభం కావడానికి దారులు తెరచింది. రెండు పార్టీలూ ఘర్షణల కాలాన్ని 'చీకటి అధ్యాయం'గా గుర్తించాయి. 2002 చివర్లో జరిగిన మునుపటి పీపుల్స్‌వార్ సిసి సమావేశంలో అప్పటి ఎంసిసిఐ ఐక్యతా చర్చలకు సుముఖంగా ఉందని, చర్చల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్న ప్రతిపాదనను కామ్రేడ్ కిషన్‌జీ ముందుకు తెచ్చాడు. దీనిని సిసి ఎంతో ఉత్సాహంతో, ఏకగ్రీవంగా ఆమోదించి అన్ని అధికారాలను కలిగిన అత్యున్నత స్థాయి ప్రతినిధివర్గాన్ని (హై-పవర్ డెలిగేషన్) చర్చల కోసం ఎంపిక చేసింది. ఇందులో కామ్రేడ్ కిషన్‌జీ ఒకరు. 2003-04లలో రెండు పార్టీల మధ్య మూడు విడతలుగా జరిగిన ద్వైపాక్షిక చర్చలలో కామ్రేడ్ కిషన్‌జీ కీలక పాత్ర పోషించాడు. వాటి సానుకూల ఫలితమే 2004 సెప్టెంబర్ 21న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆవిర్భావం. నక్సల్బరీ తర్వాత దాదాపు నాలుగు దశాబ్దాల చరిత్ర గమనంలో ఇది ఒక మహత్తర ఘట్టం. ఇది తన ఐక్యతా కాంగ్రెస్-తొమ్మిదో కాంగ్రెస్‌ను 2007 జనవరిలో జయప్రదంగా పూర్తి చేసుకుంది. ఈ కాంగ్రెస్ కామ్రేడ్ కిషన్‌జీని సిసిఎంగా, పిబిఎంగా ఎన్నుకుంది.

## తూర్పు, ఉత్తర భారతావనిలో ఉద్యమ అభివృద్ధికి కృషి

1993 చివరి నుండి కామ్రేడ్ కిషన్‌జీ విప్లవ జీవితం ప్రధానంగా తూర్పు, ఉత్తర భారత రాష్ట్రాలలో, ప్రత్యేకించి పశ్చిమ బెంగాల్‌లో విప్లవోద్యమ అభివృద్ధితో, విస్తరణతో పెనవేసుకుంది. 1994 ప్రారంభం నుండి బెంగాల్‌ను తన ప్రధాన కార్యక్షేత్రం చేసుకుంటూనే

తర్వాత మునుపటి పార్టీ యూనిటీ, పీపుల్స్‌వార్‌ల మధ్య ఐక్యతా చర్చలు వేగవంతమయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లో వ్యక్తులుగా, సంస్థలుగా కొనసాగుతున్నవాళ్లు అనేక మంది కా.కిషన్‌జీ నాయకత్వంలో పార్టీ చేపట్టిన ఐక్యతా కృషి ఫలితంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) (పీపుల్స్‌వార్‌)తో 1995 నాటికే సమైక్యం కాసాగారు. పార్టీ పంథాపై దృఢంగా నిలబడి ఆయన కేంద్రకమిటీ తరఫున వివిధ విప్లవ గ్రూపులతో, జాతి పోరాట సంస్థలతో సుహృద్భావ వాతావరణంలో పొలిమికల్ చర్చలు కొనసాగించాడు. మన పార్టీ రాజకీయాలతో చాలా మందిని పార్టీలోకి ఆకర్షించగలిగాడు. విభిన్న శక్తుల, సంస్థల మధ్య భావ సమైక్యత, కార్యసారూప్యత, నిర్మాణ సారూప్యతలను సాధించడానికి ఐక్యత-ఘర్షణ-మరింత ఉన్నతమైన ఐక్యత దిశలో కామ్రేడ్ కిషన్‌జీ చేపట్టిన కృషి వలన విప్లవకారుల ఐక్యతకు దారి సుగమమైంది.

ఈ క్రమంలో మునుపటి పార్టీ యూనిటీతో ఐక్యతా ప్రక్రియ ప్రారంభమైంది. కామ్రేడ్లీ వాతావరణంలో దాదాపు నాలుగేళ్లు కొనసాగిన చర్చల తర్వాత 1998 ఆగస్టులో రెండు పార్టీలు సమైక్య భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) (పీపుల్స్‌వార్‌)గా కలిసిపోయాయి. ఇలా దేశంలో గణనీయమైన ప్రాంతాలలో విప్లవ రాజకీయాలతో దృఢంగా పనిచేస్తూ ప్రజల గుర్తింపు పొందిన రెండు పార్టీలు సమైక్యం గావడంతో నిజమైన విప్లవకారుల మధ్య ఐక్యతా వాతావరణంలో పెద్ద మార్పు జరిగింది. ఈ రెండు పార్టీల సమైక్యత దరిమిలా 2001 మార్చ్‌లో మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ తన 9వ కాంగ్రెస్‌ను జయప్రదంగా పూర్తి చేసుకుంది. సిపిఐ (ఎం-ఎల్) 8వ కాంగ్రెస్ తర్వాత దాదాపు 30 సంవత్సరాలకు దాని వారసత్వాన్ని కొనసాగిస్తూ జరుపుకున్న కాంగ్రెస్ అది. ఆ కాంగ్రెస్ మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ పంథాను మరింత సుసంపన్నం చేసింది. నిర్మాణ, సైనిక రంగాలలో ఉన్నతమైన అవగాహనను కల్పించింది. మిగిలిన విప్లవకారుల మధ్య ఐక్యతా ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకుంది. విముక్తి ప్రాంతాల నిర్మాణ లక్ష్యంతో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం, గెరిల్లాజోన్లలో గెరిల్లాబేస్‌లను నిర్మించడం ద్వారా విముక్తి ప్రాంతాల సాధన ప్రక్రియను వేగవంతం చేయడం, వ్యూహాత్మక ఆత్మరక్షణా దశలో ఎత్తుగడలపరమైన ఎదురుదాడులు చేపట్టడం, సమస్త శక్తులను కేంద్రీకరించి పార్టీ తన కర్తవ్యాలను క్యాంపెయిన్ల రూపంలో పూర్తి చేయడం, గ్రామ (రాజ్య) కమిటీలను శక్తివంతమైన విప్లవ ప్రజా కమిటీలుగా తీర్చిదిద్దడంపై ఆ కాంగ్రెస్ సరియైన డైరెక్షన్ ఇచ్చింది. ఆ కాంగ్రెస్‌లో ముందుకు వచ్చిన అతివాద దుస్సాహసిక పంథాను మెజార్టీ ప్రతినిధులు ఓడించి సరైన విప్లవ పంథాలో గత కార్యాచరణను సుసంపన్నం చేసుకున్నారు. 1980లో పార్టీ చేసిన గత కార్యాచరణ సమీక్ష తర్వాతి విప్లవాచరణకు ఒక కరదీపికగా పనిచేయగా, 1995, 2001 సమీక్షలు ప్రస్తుత



రాష్ట్రాలలో ఏర్పడి పనిచేస్తున్న విప్లవ విద్యార్థి సంఘాలు ఒక దేశవ్యాప్త సమాఖ్యగా ఏర్పడి బలమైన విద్యార్థి ఉద్యమానికి పునాదులు వేశాయి. కామ్రేడ్ ప్రహ్లాద్ ఈ సమాఖ్య నిర్మాణానికి కృషి చేయడమే గాకుండా దీని ప్రథమ మహాసభలను దగ్గరుండి జయప్రదం చేశాడు.

“శత్రు అప్రకటిత యుద్ధాన్ని ఆత్మరక్షణ యుద్ధం ద్వారా ఓడిద్దాం....” అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ విడుదల చేసిన సర్క్యులర్ వెలుగులో పార్టీ ఆ సమయంలో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. శత్రువు కొనసాగిస్తున్న నిర్బంధ పరిస్థితుల్లో రాష్ట్రకమిటీని ఐదుగురికి కుదించాలనీ, స్వీయాత్మక శక్తులను కాపాడుకోవడంలో భాగంగా గణనీయమైన సంఖ్యలో విప్లవ కార్యకర్తలను దండకారణ్యానికి తరలించాలనీ, దేశంలోని ఇతర రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్ ఆవల) ముఖ్యంగా పారిశ్రామిక పట్టణాలలో నూతనంగా విప్లవ శక్తులను మోహరించాలనీ పార్టీ ముఖ్యమైన ఎత్తుగడలు చేపట్టింది. ఈ క్రమంలో పార్టీ నిర్ణయం మేరకు కామ్రేడ్ కోటన్న దండకారణ్య వుద్యమ మార్గదర్శకత్వ బాధ్యతలు చేపట్టి అడవికి పయనమయ్యాడు. అలా ఆయన సాయుధ గెరిల్లా బలగాల మధ్యకు, ప్రత్యక్ష ప్రజాయుద్ధ రంగానికి చేరాడు. నైజాం వ్యతిరేక పోరాటంలో కొమురం భీం సహచర్యంలో రజాకార్లతో హోరీహోరీగా పోరాడి తన ప్రజల కోసం ప్రాణలర్పించిన ఆదివాసీ వీరయోధుడు ‘రాంజీ గోండు’ పేరును ఆయన పెట్టుకున్నాడు. అప్పటి నుంచి దండకారణ్య ప్రజలలో, కేడర్లలో ‘రాంజీ దాదా’గా సుపరిచితుడై, అందరికీ అభిమానపాత్రుడై, వాళ్ల హృదయాలలో చిరస్థాయిగా స్థిరపడిపోయాడు.

## ప్రజాయుద్ధ సేనానిగా ప్రేరణాదాయకమైన గెరిల్లా జీవితం

కామ్రేడ్ రాంజీకి దేశభక్తి, సైనిక జీవితం పట్ల మక్కువ బాల్యం నుంచే అలవడ్డాయని ముందే చెప్పుకున్నాం. ఆయన ప్రజాయుద్ధ రాజకీయాలలో ప్రవేశించాక ప్రజాయుద్ధ సూత్రాలను, గెరిల్లా యుద్ధతంత్రాన్నీ, ప్రజా సైన్య నిర్మాణావశ్యకతనూ, చైనా, వియత్నాం, రష్యా విప్లవాల అనుభవాలను, ఎర్రసైన్యం అనుభవాలను, ప్రపంచ యుద్ధాల అనుభవాలను, సున్-జూ, క్లాస్‌విట్జ్ తదితర యుద్ధ నిపుణుల రచనలను, వివిధ దేశాల సైనిక మాన్యువల్స్‌ను చాలా శ్రద్ధగా, లోతుగా అధ్యయనం చేసేవాడు. కామ్రేడ్ రాంజీ తాను అధ్యయనం చేయడంతో పాటు వాటిని పార్టీ కేడర్లతో చదివించడానికి ప్రత్యేక కృషి చేసేవాడు. ఇది ఆయనలోని సమిష్టి స్ఫూర్తికి నిదర్శనం. సైనిక శిక్షణ పట్ల ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించేవాడు. భారతదేశ చరిత్రలో జరిగిన అనేక యుద్ధాలను, సిక్కుల పోరాట అనుభవాలను, తమిళ పులుల గెరిల్లా యుద్ధ అనుభవాలను శ్రద్ధాసక్తులతో అధ్యయనం చేసేవాడు. ఆ అనుభవాలను మావోయిస్టు సైనిక సిద్ధాంత వెలుగులో సమీక్షించి వ్యాసాల రూపంలో కేడర్లకు అందించడంలో ఎంతో కృషి చేశాడు. సైనిక ప్రజ్ఞాపాటవాలు పెంచుకోవడంలో ఆయన నిరంతరం అభ్యాసం చేసేవాడు.

1981 వర్షాకాలంలో తొలి సైనిక శిక్షణా శిబిరానికి కామ్రేడ్ రాంజీ హాజరయ్యాడు.

కరీంనగర్-వరంగల్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో జరిగిన ఆ తొలి సైనిక శిక్షణా శిబిరానికి వచ్చిన ఇన్‌స్ట్రక్టర్లు నేర్పిన అన్ని మెళకువలను పట్టుదలగా నేర్చుకున్నాడు. ఆ శిక్షణా క్రమంలో పొరపాటున గ్రెనేడ్ పేలి బెల్లంపెల్లి కార్మికవర్గ ముద్దుబిడ్డ, రీజినల్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విదార్ధి కామ్రేడ్ గజ్జెల గంగారాం అమరుడయ్యాడు. తొలి విడత అడవి విస్తరణలో కామ్రేడ్ పెద్ది శంకర్, తొలి యుద్ధ శిక్షణలో కామ్రేడ్ గంగారాంల నెత్తుటి త్యాగాలను కామ్రేడ్ రాంజీ ఎన్నటికీ మర్చిపోలేదు. వాటి నుంచి గుణపాఠాలు తీసి బలగాలకు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాడు. 1981 క్యాంపు మొదలు 1989 వరకు దండకారణ్యంలో జరిగిన ప్రధాన సైనిక శిబిరాలన్నింటిలో కామ్రేడ్ రాంజీ ఒక విద్యార్థిగా పాల్గొని సైనిక రంగంలో ప్రావీణ్యం సంపాదించాడు. 1982లో డివిజన్ల వారీగా జరిగిన సైనిక శిక్షణా శిబిరాలలో ఆయన రాజకీయ టీచర్‌గా గెరిల్లాలకు ప్రజాయుద్ధ పాఠాలు ముఖ్యంగా గెరిల్లా యుద్ధ ఎత్తుగడలు బోధించాడు. 'లైట్ ఈజ్ ద నైట్ ఎనిమీ' అని ఆనాటి గెరిల్లాలకు ఆయన చెప్పిన జాగ్రత్తలు ఈనాటికీ క్యాడర్లు గుర్తు చేసుకుంటారు. 1983లో జరిగిన కేంద్ర సైనిక శిక్షణా శిబిరంలో ఆయన విద్యార్థిగా, రాజకీయ ఉపాధ్యాయుడుగా పాల్గొని ఆనాటికి మెరుగైన శిక్షణను బలగాలకు అందించడానికి రాష్ట్రకమిటీ కార్యదర్శిగా శక్తివంచన లేకుండా కృషి చేశాడు. ఆ తర్వాత ఏపి రాష్ట్ర కమిటీ, దండకారణ్య ఫారెస్ట్ కమిటీల చొరవతో 1987లో, 1989లో జరిగిన సైనిక శిక్షణా శిబిరాలు ప్రజాసైన్య అభివృద్ధిలో ముఖ్యమైన ఘట్టాలు. మావోయిస్టులుగా మారిన సోదర శ్రీలంక తమిళ జాతి పోరాటకారులు కార్మికవర్గ అంతర్జాతీయతత్వంతో ఆ క్యాంపులలో ఇన్‌స్ట్రక్టర్లుగా పాల్గొని అడ్వాన్స్‌డ్ మిలటరీ జ్ఞానాన్ని అందించారు. గెరిల్లాలకు అవసరమైన సైనిక మెళకువలను నేర్పారు. వీటన్నింటినీ కామ్రేడ్ రాంజీ చాలా పట్టుదలగా నేర్చుకున్నాడు. ఆ అనుభవాన్ని ఆయన జంగల్ మహల్‌లో గెరిల్లాలకు ఒక నాయకుడిగా, సైనిక ఇన్‌స్ట్రక్టర్‌గా అందించి శత్రువుపై సాహసోపేతమైన దాడులు చేసి విజయాలు సాధించడానికి తోడ్పడ్డాడు. 2010 ఫిబ్రవరి 15న 24 మంది ఈస్ట్రన్ ఫ్రాంటియర్ రైఫిల్స్ జవాన్లను మట్టుబెట్టిన సిల్దా రెయిడ్‌ను ఆయనలోని సైనిక ప్రతిభా పాటవాలకు వుదాహరణగా చెప్పుకోవచ్చు. సైనిక శిక్షణా శిబిరాలలో కామ్రేడ్ రాంజీ తన తోటి గెరిల్లాలకు చెప్పిన 'డట్‌కే ఖానా - డట్ కే కామ్ కర్‌నా' (దిట్టంగా తినాలి - గట్టిగా పనిచేయాలి) ఈనాటికీ ఆ తరం గెరిల్లా కమాండర్ల నాలుకలపై నినాదప్రాయంగా కదలాడుతుంది.

సైనిక క్రమశిక్షణకు కామ్రేడ్ రాంజీ పెట్టింది పేరు. ఆయన తన శరీర దారుఢ్యానికి ఎంతటి ప్రాధాన్యతను ఇచ్చేవాడో, గెరిల్లా క్రమశిక్షణలో భాగంగా అందరిచే దానిని పాటింపజేయడానికి శ్రద్ధ చూపేవాడు. తుపాకులను పట్టుకోవడం దగ్గరి నుంచీ గ్రౌండ్‌లోని ప్రతి ఐటమ్ వరకూ ప్రతీది ఆయన ఒక సుశిక్షిత మావోయిస్టు సైనిక కమాండర్‌గా



సీపీఎం అధికార కేంద్రంగా మారిన పశ్చిమ బెంగాల్‌లో కామ్రేడ్ కిషన్‌జీ పార్టీ అప్పగించిన కర్తవ్యాన్ని పరిపూర్తి చేయడంలో భాగంగా విప్లవోద్యమాన్ని పునఃసంఘటితం చేయడానికి కృషి చేశాడు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా పశ్చిమ బెంగాల్‌లో 'మార్క్సిస్టులు' భూసంస్కరణలను అమలు చేసారనీ, ప్రజలకు అరచేతిలో 'వైకుంఠం' చూపిస్తున్నారంటూ వారి వందిమాగధులు కొనసాగిస్తున్న కలం యుద్ధం, ప్రచార హోరు ఎంత బూటకమో ప్రపంచానికంతా అర్థమవసాగింది. ఇది వారి అంతానికి ఒక ప్రారంభం అనీ, అక్కడ వారి అధికార పీఠాన్ని కుదిపివేస్తుందనీ, నక్సల్బరీ మరింత ఉన్నత రూపంలో అక్కడకు తిరిగి వచ్చిందనీ వాళ్లలో వణుకు మొదలైంది. పశ్చిమ బెంగాల్‌లో మూడు దశాబ్దాలకు పైగా ప్రజావ్యతిరేక పాలనను సాగించిన 'మార్క్సిస్టుల' ఎరుపు రంగు విప్లవ ప్రజా పోరాటాల వెల్లువతో వెలిసిపోసాగింది. ఈ కృషిలో కామ్రేడ్ కిషన్‌జీ పోషించిన పాత్ర ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. సీపీఎం సాగించిన సోషల్ ఫాసిస్టు పాలనతో, అనుసరించిన ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలతో, ప్రజలపై సాగించిన దారుణ హింసా, దమనకాండలతో అది ప్రజల తీవ్ర క్రోధానికి, అసహ్యానికి గురి అయ్యింది. దాని ఫలితమే మే 2011లో జరిగిన ఎన్నికల్లో ఎదుర్కొన్న ఘోర పరాజయం.

విప్లవ శక్తులను ఐక్యం చేయడంలో పార్టీ మొదటి నుంచి కృషి చేస్తూ వచ్చింది. 1980ల తర్వాతి కార్యాచరణను 1995లో జరిగిన మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ అఖిల భారత ప్రత్యేక మహాసభ లోతుగా సమీక్షించింది. ఈ సమీక్షను ఆయుధంగా చేపట్టిన కామ్రేడ్ కిషన్‌జీ వివిధ విప్లవ గ్రూపులతో, శక్తులతో జరిగిన ఐక్యతా చర్చలలో తన వంతు పాత్రను సృజనాత్మకంగా నిర్వహించాడు.

ఆ మహాసభ ప్రస్తుత యుగ స్వభావం గురించి "ఈనాటికీ ఇది లెనినిస్టు యుగమే" అని నిర్ధారించడంతో పాటు 1977 ఆగస్టులో సాయుధ పోరాట విరమణ పిలుపు ఇవ్వాల్సిన అవసరం లేకుండిందనీ, డెంగ్ రివిజనిస్టు ముఠా మూడు ప్రపంచాల సిద్ధాంతం మావో ఆలోచన విధానం యొక్క వక్రీకరణ అనీ, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకున్న వికాస-సంక్షోభ పరిణామాల పట్ల స్పష్టత కల్పిస్తూ ఎన్నికల బహిష్కరణలో సాత్వికత, క్రియాశీలతలపై స్పష్టతతో పాటు, మరెన్నో విషయాలపై స్పష్టత నిచ్చింది. సిద్ధాంత, రాజకీయ విషయాలతో పాటు నిర్మాణ, సైనిక రంగాలలో కూడా మహాసభ కొత్త కోణాలలో తన అనుభవాన్ని సమీక్షించి ఉన్నత అవగాహనను పెంపొందించింది. విప్లవ కార్యాచరణలో రాజ్యాధికార స్పృహను పెంచి, గెరిల్లా జోన్లపై స్పష్టతను ఇచ్చింది.

ఆ మహాసభలోనే సైనిక వ్యవహారాల కోసం స్మోమాను, రాజకీయ విద్య కోసం స్మోప్‌ను కేంద్రకమిటీ ఏర్పర్చింది. స్మోప్ బాధ్యతలను కా.కిషన్‌జీకి అప్పగించింది. ఆ మహాసభ

పార్టీలుగా మిగిలిపోయిన వారితో రాజకీయ సమైక్యతను సాధించడం కోసం ఆయన వాటి మధ్య గల రాజకీయ, సైద్ధాంతిక విభేదాలను లోతుగానూ, విస్తృతంగానూ అధ్యయనం చేశాడు. విశాల దృక్పథంతో అర్థం చేసుకున్నాడు.

1970ల మధ్యలో ఆనాటి ఎం-ఎల్ పార్టీ చేపట్టిన సమైక్యతా కృషి ఎలాంటి ఆశాజనక ఫలితాలను ఇవ్వకపోవడంతో పార్టీ రూపొందించిన వ్యూహం-ఎత్తుగడలు, గతాన్ని సమీక్షించుకొని సాయుధ పోరాట మార్గంలో పురోగమిద్దాం (ఆత్మవిమర్శనా నివేదిక)పై ఆధారపడి ముందుగా విప్లవ ప్రజా ఉద్యమాన్ని నిర్మించడంపై కేంద్రీకరించాలనే నిర్ణయానికి వచ్చింది. ఆ అనుభవంపై ఆధారపడి తిరిగి సమైక్యతా కృషిని కొనసాగించడమే నిజమైన విప్లవకారుల మధ్య సూత్రబద్ధ సమైక్యతను సాధించడానికి పునాదులు వేస్తుందని పార్టీ ఒక నిశ్చితాభిప్రాయానికి కూడా వచ్చింది. కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో పార్టీ సాధించిన గొప్ప విజయాలు చరిత్ర గతిని మార్చి వేసాయి. వాటిని ఉన్నత స్థాయి ఉద్యమాలుగా వికసింపచేయడానికి చేసిన కృషిలో భాగంగానే దండకారణ్యవుద్యమం ఆవిర్భవించింది. 1980ల చివరి నాటికి ఉత్తర తెలంగాణ, దండకారణ్యాలు గెరిల్లా జోన్లుగా ఎదిగి వచ్చాయి. ఈ సుసంపన్నమైన అనుభవంపై ఆధారపడి, వాటి ప్రతినిధిగా, నాయకుడిగా కామ్రేడ్ కిషన్‌జీ పార్టీని దేశవ్యాప్తంగా సమైక్యపర్చే కృషిని కొనసాగించాడు.

ఎఐసిసిసిఆర్ (అఖిల భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమన్వయ సమితి) ఏర్పాటు సమయం నుండి స్వతంత్రంగానే ఉండిపోయి ఒక విశాల భూభాగంలో విప్లవోద్యమ నిర్మాణాన్ని కొనసాగిస్తున్న మునుపటి మావోయిస్టు కమ్యూనిస్టు కేంద్రం (ఎంసిసి), మునుపటి పీపుల్స్‌వార్ పార్టీల మధ్య 1980ల ప్రారంభం నుండీ కొనసాగుతున్న సమైక్యతా చర్చలను ఒక కొలిక్కి తీసుకొచ్చి, భిన్న స్రవంతులను ఒక మహా స్రవంతిగా మలచడానికి రెండు పార్టీలు అధిక ప్రాధాన్యతను ఇచ్చాయి. అంతకు ముందు నుండే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు)లో భాగంగా వుండిన పార్టీ యూనిటీతో కూడా సమైక్యతను సాధించడానికి మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ కృషి చేస్తూ వచ్చింది.

అదే సమయంలో ఉద్యమం దెబ్బతిన్న పశ్చిమబెంగాల్‌లో ప్రజల ఆకాంక్షలకు కార్యరూపం ఇవ్వడానికి కామ్రేడ్ కిషన్‌జీ ఎంతో నిర్మాణ దక్షతతో, పట్టుదలతో కృషిని ప్రారంభించాడు. ఏ రంగంలో ఆయన కృషిని ప్రారంభించినా సత్ఫలితాలు సాధిస్తాడన్న విశ్వాసం చూరగొన్న నాయకుడాయన. కలకత్తా మహా నగరంలో ఆయన కృషి ఫలితంగా అనతి కాలంలోనే విప్లవ పవనాలు తిరిగి వీచసాగాయి. ప్రెసిడెన్సీ కాలేజీలో, జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఎర్ర మందారాలు విచ్చుకోసాగాయి. నక్సల్బరీ తర్వాతి నుంచి క్రమంగా నయా రివిజనిస్టు



నియమబద్ధంగా అమలు చేయించేవాడు. ఏపి రాష్ట్రకమిటీ నాయకత్వంలో దండకారణ్యంలో ఫారెస్టు కమిటీ గెరిల్లా దళాల అనుభవాలను క్రోడీకరించి గెరిల్లా దళాలకు స్థాయీ ఆదేశాల (స్టాండింగ్ ఆర్డర్స్)ను రూపొందించి అందించడంలో, మావోయిస్టు గెరిల్లా సైనికుడిగా వాటిని క్రమశిక్షణాయుతంగా అమలు చేయడంలో కామ్రేడ్ రాంజీ ఆదర్శంగా నిలిచేవాడు. తూర్పు కనుమలనైనా, మాడ్ కొండలనైనా ఆయన సునాయాసంగా ఎక్కేవాడు. సహచర కామ్రేడ్స్‌ను ప్రోత్సహిస్తూ వారిలోని యువశక్తిని వెలికి తీయడానికి పరుగులో, నడకలో, బరువులు మోయడంలో వాళ్లతో పోటీ పడేవాడు. గెరిల్లాలు తమ కిట్టు, ఆయుధాలతో పాటు కనీసం 20-25 కిలోల బరువుతో ఎంత దూరమైనా, ఎలాంటి టెర్రయిన్‌లోనైనా సునాయాసంగా వెళ్లిపోవాలనీ తాను పాటిస్తూ ఇతరులను ప్రోత్సహించేవాడు.

1999లో గెరిల్లా సైన్య నిర్మాణంపై పార్టీ కేంద్రకమిటీ (సి.సి.) విస్తృతంగా లోతైన చర్చలు జరిపింది. 1980 నుంచి 1999 వరకూ పెంపొందిన దళాల, ప్లాటూన్ల అనుభవాలను సమీక్షించింది. ప్రజాయుద్ధంలో సాధించిన అభివృద్ధిని, విముక్తి ప్రాంత లక్ష్యాన్ని సి.సి. కూలంకషంగా చర్చించింది. ఆ చర్చల ఫలితమే 2000 డిసెంబర్ 2 నాడు ప్రజా గెరిల్లా సేన (వర్తమాన పి.ఎల్.జి.ఏ.) ఆవిర్భావం. ఇందులో కామ్రేడ్ రాంజీ పాత్ర క్రియాశీలమైంది. ఆ రోజు ఆయన దండకారణ్యంలో ప్రత్యక్షంగా ఉండి గొప్ప విప్లవోత్సాహ వాతావరణంలో పి.జి.ఏ. నిర్మాణానికి నాయకత్వం వహించాడు. ఆ సందర్భంగా సి.సి. సందేశాన్ని కేంద్రకమిటీ సభ్యునిగా గెరిల్లాలకు సృజనాత్మకంగా అర్థం చేయించడం ద్వారా ప్రజాసైన్యం పట్ల లోతైన అవగాహనను వారిలో పెంపొందించాడు. 2010 డిసెంబర్‌లో పిఎల్‌జిఏ జరుపుకున్న దశాబ్ది వేడుకలలో ప్రతిభావంతంగా ఉపన్యసించి, కాంగ్రెస్ అందించిన కేంద్ర కర్తవ్యాన్ని పరిపూర్తి చేయడం కోసం అన్ని రంగాలలో పిఎల్‌జిఏ తన శక్తియుక్తులను పెంచుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశాడు. ఆయన మాటల్లో ....

*“బలమైన ప్రజా పోరాటాల్ని నిర్మించకుండా, ప్రజల్ని రాజకీయంగా ఉత్తేజపర్చి పిఎల్‌జిఏలోకి పెద్దయెత్తున భర్తీ చేసుకోకుండా ప్రజాసైన్యాన్ని బలోపేతం చేయలేం. అలాగే ప్రజాసైన్యం అండ లేకుండా ప్రజా పోరాటాల్ని దీర్ఘకాలం బలమైన పోరాటాలుగా నిలబెట్టలేం... శత్రువు మనల్ని ఒక ప్రాంతంలో చుట్టేస్తే మనం శత్రువును మరో ప్రాంతంలో చుట్టివేయాలి. అనేక కొత్త ప్రాంతాల్లో పోరాటాల్ని సృష్టించాలి. దేశవ్యాప్త పోరాటాల్లో శత్రువును చుట్టివేయాలి.....*

*....ఎక్కడైతే ప్రజా పోరాటాలు మాత్రమే ఉండి పిఎల్‌జిఏ లేదో అక్కడ పిఎల్‌జిఏను నిర్మించడానికి పూనుకోవాలి. ఎక్కడైతే పోరాటాలు లేవో పిఎల్‌జిఏ అండతో అక్కడ పోరాటాల్ని నిర్మించాలి.”*

## దండకారణ్య ఉద్యమాభివృద్ధిలో కామ్రేడ్ రాంజీ కృషి

కామ్రేడ్ రాంజీ 1986 నుంచీ 1993లో కేంద్రకమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టే వరకూ దండకారణ్య వుద్యమాన్ని అభివృద్ధి చేయడం కోసం కేంద్రీకరించాడు. 1986 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ సభ్యుడిగా ప్రత్యక్షంగా దండకారణ్య వుద్యమానికి మార్గదర్శకత్వం వహిస్తూ 1987లో నూతనంగా ఏర్పడిన ఫారెస్టు కమిటీలో ఆయన సభ్యుడయ్యాడు. 1987-93 మధ్యకాలంలో ఆయన ఫారెస్టు కమిటీ సభ్యుడిగా, సెక్రటేరియట్ మెంబర్‌గా ఉంటూ దండకారణ్య విప్లవోద్యమ అభివృద్ధికి అవిరళ కృషి జరిపాడు. గడ్చిరోలిపై ఆయన ఎక్కువ కేంద్రీకరించినప్పటికీ ఆదిలాబాద్ నుంచీ మన్యం కొండల (తూర్పు కనుమలు) వరకూ ఆయన అన్ని డివిజన్ల ఉద్యమాలతో పెనవేసుకపోయాడు. 1989లో విస్తరించిన మధ్యభారతంలోని బాలాఘాట్ డివిజన్ అభివృద్ధికి ఆయన విశేష కృషి జరిపాడు. అవసరాలకు అనుగుణంగా దూరదృష్టితో ఉద్యమ విస్తరణకు పూనుకోవాల్సిందిగా రాష్ట్రకమిటీలను ఆయన నిరంతరం ప్రోత్సహించేవాడు. 1993 చివరలో ఆయన సీవోసీ సభ్యుడిగా ఉత్తరాది రాష్ట్రాలతో పాటు, ప్రధానంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో విప్లవోద్యమ విస్తరణ బాధ్యతలపై వెళ్లినప్పటికీ దండకారణ్యం వుద్యమంతో సజీవ సంబంధాలను కలిగి వుంటూ అక్కడ జరిగే ప్రతి యుద్ధచర్యను, రాజకీయ, నిర్మాణ మార్పులను శ్రద్ధగా తెలుసుకొని అధ్యయనం చేసేవాడు.

దండకారణ్యంలో ఉద్యమ స్థితిగతులను బట్టి కమిటీలలో చర్చించి సరైన ఎత్తుగడలను చేపట్టడంలో తాను ప్రముఖ పాత్ర పోషించాడు. దండకారణ్యంలో పట్టణ రంగంలో పనిని పెంపొందించడం కోసం ఆర్గనైజర్ల పద్ధతిని ప్రవేశపెట్టడం గురించి, చంద్రపూర్, జగ్దల్‌పూర్, రాయపూర్, రాజనాంద్‌గావ్‌లతో పాటు సిరొంచ, ఆల్లపెల్లిల వరకు ఆర్గనైజర్లను నియమించడం గురించి కమిటీలలో చర్చించి అమలు చేయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాడు. ఫారెస్టు కమిటీ నిర్ణయం మేరకు ప్రజా సంఘాలను శక్తివంతంగా నడిపించడానికై ప్రజాసంఘాల ఆర్గనైజర్ల పద్ధతిని అమలులోకి తీసుకవచ్చాడు. అటవీ, మైదాన/పట్టణ వుద్యమాలను సమన్వయించి నడుపడానికి వాటి మధ్య సరైన సమన్వయం కోసం తగిన నిర్మాణ రూపాలను ప్రవేశపెట్టడానికి కృషి చేశాడు. సైనిక రంగాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా దండకారణ్యంలో 1993లో ప్రత్యేక మిలటరీ దళాలను, 1995లో ప్లాటూన్ నిర్మాణాన్ని ప్రవేశపెట్టి ప్రజాసైన్య నిర్మాణానికి పునాదులు వేయడంలో ఎఫ్‌సీ సభ్యుడిగా, ఆ తర్వాత సీవోసీ సభ్యుడిగా కామ్రేడ్ రాంజీ ఎంతో చొరవను ప్రదర్శించాడు. 1994లో గ్రామ రాజ్య కమిటీ (నేటి విప్లవ జనతన సర్కార్)ల నిర్మాణంపై కేంద్రకమిటీ చేసిన తీర్మానం వెనుక, దాన్ని దండకారణ్యంలో అమలులోకి తేవడంలో కామ్రేడ్ రాంజీ చేసిన సైద్ధాంతిక, రాజకీయ కృషికి ఎంతో ప్రాధాన్యత వుంది.



సిసి, ఎస్‌జడ్‌సిలు విశ్లేషించి, సంశ్లేషించిన దండకారణ్య ఉద్యమ అనుభవాలపై ఆధారపడి అక్కడి గెరిల్లా యుద్ధాన్ని పురోగమింపజేయడంలో, శత్రువుపై ఎత్తుగడల ఎదురుదాడులను తీవ్రతరం చేసి పెద్దఎత్తున శత్రు బలగాలను నిర్మూలించి ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో, పిఎల్‌జిఏను, ప్రజా మిలీషియాను సాయుధం చేయడంలో, ప్రజాయుద్ధాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో, విముక్తి ప్రాంతం లక్ష్యంతో అక్కడి ఉద్యమాన్ని పురోగమింపజేయడంలో కామ్రేడ్ రాంజీ నిరంతరం ఆలోచిస్తూ, పార్టీ కమిటీలను, నాయకత్వ కేడర్లను ఆలోచింపజేస్తూ, తగిన నిర్ణయాలు తీసుకునేలా డ్రైవ్ చేసేవాడు. గెరిల్లా జోన్లలో ప్రజాయుద్ధ అవసరాల్ని తీర్చడం కోసం ఆయుధాల తయారీకై ప్రత్యేక యూనిట్లను నెలకొల్పడం పట్ల ఆయన మొదటి నుండి ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టేవాడు.

కేంద్రకమిటీ నిర్దేశకత్వంలో గత 30 సంవత్సరాలలో దండకారణ్య వుద్యమంలో వచ్చిన ప్రతి మలుపులో కామ్రేడ్ రాంజీ తనదైన ముద్ర వేశాడు. అక్కడి ఉద్యమాభివృద్ధిలో కామ్రేడ్ రాంజీ కృషి మరువలేనిది. మొదట జగిత్యాలలో, తర్వాత దండకారణ్యంలో తాను ప్రత్యక్షంగా పని చేస్తూ గడించిన అనుభవాలను జంగల్ మహల్ ప్రాంతంలో అన్వయించి ప్రత్యామ్నాయ ప్రజా రాజ్యాధికార వ్యవస్థను నిర్మించేందుకు తపన పడ్డాడు. 2011 ఫిబ్రవరి 10 నాడు దండకారణ్య పార్టీ జరుపుకున్న మూడు దశాబ్దాల దండకారణ్య విప్లవోద్యమ వేడుకలలో ఆయన చాలా వుత్సాహంగా పాల్గొని ప్రపంచవ్యాప్తంగా పెంపొందుతున్న విప్లవ పరిస్థితులు, దెబ్బతింటున్న విప్లవ నాయకత్వ శక్తుల నేపథ్యంలో దండకారణ్య ఉద్యమం ముందున్న సవాళ్లను చాలా లోతుగా విశ్లేషించి చెప్పాడు. అదే ఆయన దండకారణ్య విప్లవ శ్రేణులకు ఇచ్చిన తుది సందేశం.

## దేశవ్యాప్త విప్లవ శక్తుల ఐక్యత కోసం కృషి చేసిన ఆదర్శ కమ్యూనిస్టు

1993 చివరలో కామ్రేడ్ రాంజీ కేంద్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడిగా దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాలలో ఉద్యమ విస్తరణ బాధ్యతలు చేపట్టాడు. ఆయన ప్రధాన కార్యక్షేత్రం పశ్చిమ బెంగాల్ అయ్యింది. అక్కడ ఆయన 'కిషన్‌జీ'గా పరిచయమయ్యాడు. అక్కడ ఆయన ఏకకాలంలో అనేక బాధ్యతలు చేపట్టాడు. మహత్తర నక్సల్బరీ తిరుగుబాటు తాత్కాలిక ఓటమికి గురై వుద్యమం దెబ్బతిన్న కలకత్తా మహా నగరంలో, నదియా, ముర్షిదాబాద్, 24 పరగణాలు, తూర్పు, పశ్చిమ మేదినీపూర్‌లలో ఉద్యమాన్ని పునర్నిర్మించి అభివృద్ధి చేసే బృహత్తర కర్తవ్యాన్ని పార్టీ ఆయనకు అప్పగించింది. నక్సల్బరీ వెనుకంజతో ముక్కచెక్కలైన పార్టీని తిరిగి సమైక్యం చేసే ప్రధాన కర్తవ్యాన్ని పరిపూర్తి చేసేందుకు అప్పటి కేంద్రకమిటీ ఏర్పర్చిన ప్రతినిధి వర్గంలో సభ్యుడిగా ఆయన తన బాధ్యతలను ఎంతో గొప్పగా నిర్వహించాడు. అతివాద దుస్సాహసికవాదం, మితవాద అవకాశవాదాలకు బలై, ఎవరికివారే చిన్న, పెద్ద గ్రూపులుగా,